# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## ప్యానల్ స్పీకర్‌గా ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి



**బుచ్చి సెప్టెంబర్ 22 ప్రభాతవార్త** ప్యానల్ స్పీకర్‌గా కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ప్రకటించడంతో ఆయన అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దివంగత నేత నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి కుమారుడుగా 6సార్లు ఎమ్మెల్యేగాగెలిచిన నాయకుడు ప్రసన్నకుమార్‌రెడ్డి,1994లో ఒక్కసారి దివంగత నేత నందమూరి తారకరామారావు క్యాబినెట్‌లో షుగర్ మంత్రిగా పనిచేశారు.ప్రస్తుతం జగన్‌మోహన్‌రెడ్డి కొలువులో ఆయనకు ప్యానల్ స్పీకర్‌గా అవకాశం దక్కింది.ఎంతో సీనియర్ శాసనసభ్యుడు అయిన ప్రసన్నకుమార్‌రెడ్డికి మంత్రి వర్గంలో స్దానం లభించకపోయినా ఇలా ప్యానల్ స్పీకర్‌గా అయిన ఎంపిక చేయడం ఆయన వర్గీయులలో కొంత సంతోషం కనిపిస్తుంది.వైసిపి నాయకులు,కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## చట్టాలంటే గౌరవం లేని జగన్

**నెల్లూరు సెప్టెంబర్ 22, ప్రభాతవార్త** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి చట్టాలంటే అసలు గౌరవమే లేదని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పొంగూరు నారాయణ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని బట్వాడిపాళెంలోని తెలుగుబాపిస్టు చర్చిలో చంద్రబాబునాయుడు త్వరగా విడుదల కావాలని చేస్తున్న రిలే నిరాహార దీక్షలో భాగంగా రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు ఊరందూరు సురేంద్రబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు త్వరగా విడుదల అవ్వాలని ఆ ఏసుప్రభువును వేడుకున్నామన్నారు. ఏవరైతే చంద్రబాబును అక్రమంగా జైల్లో పెట్టేందుకు సహకరించారో ఆ అధికారులందరూ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. త్వరలోనే చంద్రబాబు విడుదల అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ళ విజేతరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య, నగర అధ్యక్షుడు మామిడాల మధు, చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, కువ్వారపు బాలాజీ, కువ్వారపు నాగేశ్వరరావు, తాళ్ళపాక అనూరాధ, దొడ్డపనేని రాజానాయుడు, కరిముల్లా, కాకర్ల తిరుమలనాయుడు, డాక్టర్ ధర్మవరం గణేష్‌కుమార్, శివాచారి, ఖాదర్‌బాషా, పూడి ఆనంద్, అన్నంగి ప్రసాద్, పొత్తూరి శైలజ, సుశీలమ్మ, కమ్మ కళ్యాణి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## వర్షాలకోసం పరమేశ్వరుడికి సహస్రఘట్టాభిషేకం



**బుచ్చి సెప్టెంబర్ 22 ప్రభాతవార్త** ప్రస్తుతం వర్షాలు తక్కువగా ఉన్నాయని వర్షాలకోసం పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో పరమేశ్వరుడికి సహస్రఘట్టాభిషేకం చేయనున్నట్లు జొన్నవాడ దేవస్దానం చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు తెలిపారు. ప్రస్తుతం సోమశిలలో కూడా 25 టిఎంసిలు మాత్రమే నీరు వుంది.మొదటికారులకు నీరు కావాలంటే డ్యాం నిండాల్సిన పరిస్ధితి ఉందని అందువల్ల పరమేశ్వరుడి అనుగ్రహం కోసం సహస్రఘట్టాభిషేకం చేయనున్నట్లు ఆయన తెలిపారు.ప్రజలు,రైతులు అందరు సుభిక్షింగా ఉండాలని ఈనెల 28 వ తేది ఉదయం 8 గంటల 12.30 నిమిషాల వరకు ఈకార్యక్రమం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమాలన్ని కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఆశీర్వాదంతో ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు.
ఈకార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గోనాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రజలందరు సుభిక్షంగా ఉండాలని ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. త్వరలో జరగనున్న దశరా ఉత్సవాలలో కూడా ప్రజలు పెద్దఎత్తున పాల్గోనాలని శ్రీమల్లికార్జునస్వామి,కామాక్షితాయి కృఫకు పాత్రులు కావాలని ఆయన కోరారు.ఈకార్యక్రమంలో ఆలయ ఇఒ వి.గిరికృష్ణ , ట్రస్టు బోర్డు మెంబర్లు తిరువాయిపాటి నందకుమార్, గుమ్మ రఘురామయ్య,విజయ్మ,విమలమ్మ, కామేశ్వరమ్మ,శశిస్వామి,ప్రధానార్చకులు గంగాప్రసాద్, ఈకార్యక్రమంలో పాల్గోన్నారు.

## నేడే దొరసానమ్మ గంథ మహోత్సవం

**అనుమసముద్రంపేట, సెప్టెంబర్22,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన హజరత్ సయ్యద్ ఖాజా రహమతుల్లా నాయబ్‌రసూల్ వారి సతీమణి హబీబా ఖాతూన్(దొరసానమ్మ) గంథమహోత్సవాన్ని శుక్రావరం అంగరంగవైభవంగా నిర్వహించామని దర్గా ఇఒ మహ్మద్ హుసేన్ తెలిపారు. స్టేట్ వక్ఫ్‌బోర్డ్ ప్రత్యేక అధికారి ఆదేశాల మేరకు గంథమహోత్సవ కార్యక్రమాలన్నీ గతంలో కంటే మెరుగైన వసతులు కల్పిస్తామన్నారు. ఇప్పటికే గంథమహోత్సవం సందర్భంగా వచ్చే భక్తులకు రెండుపూటలా అన్నదానం , ప్రత్యేక షామియానాలు ,, బారికేడ్లు , మంచినీరు ఏర్పాట్లు చేస్తున్నామని, ఎప్పటికప్పుడు పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. ఈ గంథమహోత్సవ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున హాజరు కావాలని వారు కోరారు.

## మండలిలో విద్యారంగ సమస్యలపై గళమెత్తిన ఎమ్మెల్సీ



**నెల్లూరు,సెప్టెంబరు22 ప్రభాతవార్త-విద్య** విద్యారంగంలో నెలకొన్న సమస్యలపై తూర్పురాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి వెలగపూడిలోని శాసనమండలిలో మాట్లాడారు. మండల విద్యాశాఖ అధికారులకు తక్షణం జాబ్‌కార్డును అమలు చేయ్యాలన్నారు. టోఫెల్ శిక్షణలో ఇంగ్లీష్ ఉపాధ్యాయులకు అధిక పని భారం పడుతున్నందున వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేసి వారి సమస్యను పరిష్కరించానలి కోరారు. మోడల్ పాఠశాలలోని ఉపాద్యాయులకు 010 అకౌంట్ ద్వారా జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రం ఏర్పడిన నాటినుండి ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రి చేపట్టిని సంస్కరణలు విద్యావ్యవస్థలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తీసుకోవటం జరిగిందన్నారు. నాడునేడు, అమ్మఒడి, విద్యాదీవెన, నాణ్యమైన మధ్యాహ్నబోజనం, వంటి అనేక ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.

## మధ్యాహ్న భోజనం పరిశీలన



**కలువాయి, సెప్టెంబరు 22,ప్రభాతవార్త** కలువాయిలోని గిరిజన కాలనీ పాఠశాల నందు శుక్రవారం మండల విద్యాధికారి-2 గుడుగుంట శేషగిరిరావు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు. అదే విధంగా డ్రాపౌట్ పిల్లలు ఎవరైనా ఉన్న యెడల పాఠశాలకు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులకు సూచనలు అందించారు. పాఠశాలలో విద్యార్థులకు రక్తనమూనా సేకరణ పరీక్షలను వైద్య సిబ్బంది నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రతి విద్యార్థినీ, విద్యార్థులకు వైద్య పరీక్షలు, అదే విధంగా కాలనీలో పరిసరాల పరిశుభ్రతను చూసుకునేవిధంగా చర్యలు చేపట్టాలని సచివాలయ సిబ్బందికి ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్‌లో పరికరాలు చోరీ



**వింజమూరు,సెప్టెంబర్22,ప్రభాతవార్త:** వింజమూరు మండలం కాటేపల్లి, తమిదపాడుకు చెందిన రైతుల పొలాల్లో అమర్చి ఉన్న 5 విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లలోని విలువైన పరికరాలు చోరీకి గురైనట్లు రైతులు తెలిపారు. ఉప్పుటూరు రమేష్, సంగన మాలకొండయ్య, మాల్యాద్రి, మరో ఇద్దరు రైతులకు సంబంధించిన ట్రాన్స్ ఫార్మర్ పరికరాలు చోరీకి గురయ్యాయని తెలిపారు. తమ దైనందిన పనుల్లో భాగంగా యధావిధిగా పొలాల్లోకి వెళ్ళగా అప్పటికే విద్యుత్ సామాగ్రిని తీసుకెళ్ళి ఖాళీ డబ్బాలను అక్కడే వదిలేసి ఉన్నారన్నారు. ఈ చోరీ వలన 2లక్షల రూపాయల మేర నష్టం వాటిల్లిందని రైతులు విలపిస్తున్నారు.

## చవితి వేడుకల్లో విషాదం



**వింజమూరు,సెప్టెంబర్22,ప్రభాతవార్త:** శంఖవరం గ్రామంలో వినాయకచవితి ఉత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం వద్ద పండరి భజన జరుగుతున్న సమయంలో భజనలో పాల్గొన్న తాటిబోయిన మస్తాన్ (46) భజన చేస్తూ ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. వెంటనే మస్తాన్‌ను వింజమూరులోని ఆసుపత్రికి తరలించారు . అప్పటికే మస్తాన్ మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు . గుండెపోటుతో మస్తాన్ మృతిచెంది ఉంటాడని గ్రామస్తులు తెలిపారు. మస్తాన్‌కు భార్య రమాదేవి, కుమారుడు హర్షవర్ధన్, కుమార్తె మేఘన ఉన్నారు. కుటుంబ యజమాని మృతిచెందడంతో కుటుంబం శోకసముద్రంలో మునిగిపోయింది. ఈ సంఘటనతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

# ప్రజల సమస్యల పరిష్కారానికే జగనన్నకు చెబుదాం



**చేజర్ల,సెప్టెంబర్22,ప్రభాతవార్త:** మండల స్థాయిలో ప్రజల సమస్యలు పరిష్కారానికే జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రతి బుధ, శుక్రవారాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ తెలిపారు. ఈసందర్భంగా మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం కలెక్టర్ హరినారాయణన్ జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ రోనంకి కూర్మనాథ్‌తో కలసి నిర్వహించారు. పలు సమస్యలకు సంబంధించి వినతిపత్రాలు ప్రజల నుండి స్వీకరించారు. ఈకార్యక్రమానికి మండలంలోని 26గ్రామ పంచాయతీల ప్రనజలు భారీగా వచ్చి తమ సమస్యలను అర్జీ రూపంలో కలెక్టర్‌కు వినతిపత్రాలు అందజేశారు. ఎన్నో సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్న పలు రెవెన్యూ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఫిర్యాదులపై కలెక్టర్ పరిశీలించి సంబంధిత అధికారులు అర్జీలు పరిష్కరించాలని ఆదేశించారు. ఇచ్చి ప్రతి అర్జీకి రసీదు ఇచ్చారు. అర్జీదారులకు సంబంధించిన ఫోన్ నెంబర్‌లను తీసుకున్నారు. చేజర్ల మండలంలో జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భారీ స్థాయిలో 235 అర్జీలు వచ్చాయన్నారు. ఈ అర్జీలు సంబంధిత శాఖ అధికారులకు పంపామన్నారు. నిర్ణీత గడువులోగా సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. యనమదలకు చెందిన నేలటూరి అంకమ్మ పొలం సర్వే నెంబర్ 103/2ఎలో 50సెంట్లు పాస్‌బుక్‌లో ఉండగా పది సెంట్లు పొలం పక్క పొలం వారు ఆక్రమించారని విచారించి తగు న్యాయం చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. అదే గ్రామానికి చెందిన నేలూరు పద్మ గత కొన్ని సంవత్సరాల నుండి రేషన్‌కార్డు లేదని రేషన్‌కార్డు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. చేజర్లకు చెందిన సోమవరపు హాజరత్తయ్య కాలనీలో విద్యుత్ దీపాలు లేవని , స్మశానవాటికకు స్థలం కేఆటించాలని, సైడ్‌డ్రైన్‌లు, మౌళిక వసతులు కల్పించాలని అర్జీలు అందజేశారు. పెల్లేరు గ్రామానికి చెందిన ఎస్సీలు భూములకు సంబంధించి రీసర్వేలో సక్రమంగా నిర్వహించలేదని, ప్రభుత్వం తమకు కేటాయించిన భూములను ప్రభుత్వ భూములుగా రీసర్వేలో పొందుపరిచారని వినతిపత్రం అందజేశారు. ఆత్మకూరు ఆర్‌డిఒ కరుణకుమారి, జిలా పంచాయతీ అధికారి సుస్మితారెడ్డి, జిల్లాపరిషత్ సిఇఒ చిరంజీవి, డిఆర్‌డిఎ పిడి సాంబశివారెడ్డి, ఐసిడిఎస్ పిడి హేనాసుజన్, డ్వామా పిడి వెంకట్రావ్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ పెంచలయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి గంగాభవాని, ట్రాన్స్‌కో ఎస్‌ఇ ఇస్మాయిల్, వెటర్నరీ , సాగునీటి , పారుదల శాఖ, ఆర్‌అండ్‌బి, పంచాయతీరాజ్, విద్యుత్ పలు శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. తహసిల్దార్ పి.విజయ్, ఎంపిడిఒ షేక్ కరిముల్లా, జడ్పీటిసి సభ్యులు పీర్ల పార్థసారధి, ఎంపిపి తూమాటి విజయభాస్కర్‌రెడ్డి, జిల్లాలో వివిధ శాఖల అధికారులు, మండల స్థాయి, జిల్లా స్థాయి అధికారులు, సచివాలయ విఆర్‌ఒలు పాల్గొన్నారు.

# పంట నమోదు రైతులకు తప్పనిసరి



**కొడవలూరు సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:** రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలి అని జాయింట్ కలెక్టర్ కుర్మనాథ్ తెలిపారు. కొడవలూరు మండలంలోని కొడవలూరు, బసవయ్యపాలెం గ్రామాలలో శుక్రవారం పంట నమోదు ఖరీఫ్ 2023 సూపర్ చెక్క్ రికార్డ్స్ జాయింట్‌కలెక్టర్ కుర్మనాధ్ పరిశీలించారు.

ఈ సందర్భంగా రైతులందరూ పంట నమోదు మరియు బయోమెట్రిక్ పూర్తి చేసుకోవాలని తెలిపారు. పంట నమోదు అయినటువంటి వివరాలు మాత్రమే వరి కొనుగోలు, పంట నష్టం, పంటభీమా తదుపరి పథకాలకు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు ఇ. రమాదేవి, వ్యవసాయ అధికారి సిహెచ్‌ఎస్ లక్ష్మీ, సర్వేయర్ మోజస్, విఆర్‌వోలు రఘు, రాహుల్‌తేజ, గ్రామ వ్యవసాయ సహాయకులు కవిత, విష్ణుప్రియా, గ్రామ సర్వేయర్ లిసా పాల్గోన్నారు.

## "పిఎంశ్రీ" పాఠశాల పరిశీలన



**బుచ్చి సెప్టెంబర్ 22 ప్రభాతవార్త** ప్రభుత్వ పాఠశాలల్లోని పిల్లలకోం రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ స్దాయికి అణుగుణంగా విద్యను అందించడానికి నిరంతరం కృషి చేస్తున్నదని సమగ్రశిశు అభిమాన్ రాష్ట్ర పరిశీలకులు శారదాకుమారి,అపర్ణ అన్నారు.

బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీలోని రామచంద్రాపురం ప్రాధమికోన్నత పాఠశాలను శుక్రవారం ఆకస్మికంగా తనీఖి చేశారు. పిల్లలను విద్యావిషయాలపై పాఠ్యపుస్తకాలపై జగనన్న గోరుముద్ద తదితర సౌకర్యాలపై జగనన్న గోరుముద్ద తదితర సౌకర్యాలపై ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు చదువుతోపాటు విలువలను పెంపొందించే కథలు చెప్పాలన్నారు. గ్రంధాలయ పుస్తకాలను పిల్లలుచేత చదివించి దేశభక్తి,క్రమశిక్షణ పెంపొందించాలన్నారు. జగనన్న గోరుముద్ద తిని సంతృప్తి వ్యక్తం చేశారు." పిఎంశ్రీ " కి ఈ పాఠశాల ఎంపికకావడం మద్యహ్న బోజన సమయంలో పిల్లలు చక్కగా కూర్చుని బోజనం చేయడం పట్ల పాఠశాల సిబ్బందిని అబినందించారు. వారి వెంట అకడమిక్ మానిటరింగ్ అధికారి జి.సుధీర్‌బాబు, ఎంఇ ఎం .దిలీప్‌కుమార్, జిల్లా రిసోర్స్‌గ్రూప్ సభ్యులు గండికోట సుధీర్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు చింతంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, పిఆర్‌పి మల్లేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్దులు పాల్గోన్నారు.

## కావలిని కాలిఫోర్నియా నగరంగా తీర్చిదిద్దిన మహిమాన్విత ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి



**కావలి, సెప్టెంబరు 22 ప్రభాతవార్త** కావలి పట్టణాన్ని కాలిఫోర్నియా నగరంగా మహిమాన్విత కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తీర్చిదిద్దారని ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక నేతలు ఎద్దేవ చేశారు. కావలి రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో 'అభివృద్ధి' అభినందన మందార మాల పేరుతో కావలి ఎమ్మెల్యేకు వ్యంగ్య చలోక్తులతో వేదిక నేతలు కరపత్రం విడుదల చేశారు.

అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వేదిక కన్వీనర్ కరవది భాస్కర్, వేదిక నాయకులు చింతాల వెంకట్రావు, జ్యోతిబాబురావు, కొప్పర్తి నాగరాజు, పొబ్బా సాయి, ఎల్.లక్ష్మిరెడ్డిలు పాల్గొని మాట్లాడారు. ఇది కావలి ట్రంక్‌రోడ్డేనా అని ఆశ్చర్యపోయే రీతిలో విశ్వనగరాల రహదారులను మరిపించేలా 'పాలు పోసి పాతు ఎత్తుకొనేలా' ట్రంకురోడ్డు విస్తరణను, రోడ్డు నిర్మాణాన్ని (మరీ ముఖ్యంగా ఎమ్మెల్యే ఇంటి నుండి ముసునూరు సెంటర్ వరకు) అద్భుతంగా నిర్మాణం చేసినందుకు కావలి ఎమ్మెల్యేకు అభినందనలు అంటూ వ్యంగ్యంగా ఎద్దేవ చేశారు. కావలి పట్టణాన్ని బీచ్ సిటీగా చేస్తానన్న మాట నిలబెట్టుకుంటూ కావలి-తుమ్మలపెంట రెండు లైన్ల రోడ్డుని నిర్మించడంతో పాటు 20 తీర గ్రామాలకు,రూరల్ మండలాల ప్రజల కష్టాలు తీర్చిన కావలి ఎమ్మెల్యేకు కోటి దండాలు అంటూ రోడ్డు వేయలేని దుస్థితిని వ్యంగ్యంగా మాట్లాడారు. కావలి పట్టణంతో పాటు 100 గ్రామాలను కలుపుతూ పెద్దపవని రోడ్డుపై ఫైవోవర్ బ్రిడ్జిని పూర్తి చేసి దశాబ్దాల కలను సాకారం చేసిన కావలి శాసనసభ్యులకు వందనం అభివందనం అంటూ ఎమ్మెల్యేకు చురకలు అంటించారు. కావలి ప్రజలకు అతి దగ్గరగా వుండాలన్న తపనతో దగదర్తి విమానాశ్రయాన్ని కందుకూరు నియోజకవర్గానికి తరలించి విమాన ప్రయాణ అవకాశాన్ని కావలి ప్రజలకు కల్పించిన ఎమ్మెల్యేకు జయజయ ధ్వానాలు అంటూ కనీసం విమానాశ్రయాన్ని కూడా నిలుపుకోలేని అసమర్ధ ఎమ్మెల్యే అని దుయ్యబట్టారు. గ్రావెల్, మట్టి మాఫియాలను ఉక్కుపాదంతో అణిచివేసి రైతులకు, ప్రజలకు ఉచితంగా అందుబాటులోకి తెచ్చిన గ్రావెల్ దాత, మట్టి మనిషి మన ఎమ్మెల్యేకు సెల్యూట్ అంటూ ఎద్దేవ చేశారు. గ్రావెల్ మీద ఆధారపడి బతుకుతున్న వందలాది చిన్నాచితక ట్రాక్టర్ల ఓనర్లు, గిరిజన డ్రైవర్ల బ్రతుకు, కూలీల బతుకులను మీ తాబేదారులకు అప్పగించి కనీసం కూలీలకు కూడా బతుకు లేకుండా చేసిన మీకు రుణపడి వుంటారంటూ ఎమ్మెల్యే చేసిన దురాగతాన్ని ఎండగట్టారు. జగనన్న కాలనీ భూసేకరణలో ఎకరా 15 లక్షల విలువ చేసే భూమిని ఎకరా 50 లక్షలకు ప్రభుత్వానికి టోకరా చేసి అమ్మి ప్రభుత్వ ఖజానాను బలోపేతం చేసిన మన ఎమ్మెల్యే చరిత్రలో నిలిచిపోతాడని వ్యంగ్యంగా అన్నారు. బుడమగుంట జగనన్న లేఅవుట్లను ఈత కొలనలుగా మార్చి స్విమ్మింగ్ క్రీడలను ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యేకు అభినందనలు అంటూ ఎద్దేవ చేశారు. కావలిలో నాలుగు సంవత్సరాలుగా పంట కాలువలను, కుంటలను, చెరువులను, కొండెపి డ్రైన్లను, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి వేసిన అక్రమ లేఅవుట్లను బుల్డోజర్లతో తోసేసి కబ్జాకోరల నుండి ప్రభుత్వ ఆస్తిని కాపాడిన కావలి ఎమ్మెల్యే అభినందనలు అని వ్యంగ్యంగా అన్నారు. కావలి పాత, కొత్త నియోజకవర్గాన్ని గతంలో ఏ ఎమ్మెల్యే కూడా మీలా ఇంతగా అభివృద్ధి చేయలేదని ఎద్దేవ చేశారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు రిషికేష్, గుడిపల్లి వెంకి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్



**నెల్లూరు,సెప్టెంబరు22 ప్రభాతవార్త-విద్య** శుక్రవారం నగరంలోని స్దానిక ఏసీసుబ్బారెడ్డి క్రీడాప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి పురుషుల ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్-2023 పోటీలు ఘనంగా ప్రారంభమైయ్యాయి. ఈ ప్రారంబోత్సవంలో రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు, నుడాచైర్మన్ ముక్కాల ద్వారకానాద్ ముఖ్యఅతిదిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం క్రీడాకారుల పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముక్కాల మాట్లాడుతు రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలు నగరంలో నిర్వహించటం గర్వకారణమన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో క్రీడలకు, క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్ ఉందన్నారు. ప్రత్యేక ప్రణాళికతో క్రీడాభివృద్ధికి పాటుపడతామని తెలిపారు. వివిధ జిల్లాల నుండి పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లీగ్, నాకౌట్ పద్ధతిలో పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పి.సుధాకర్‌రెడ్డి, చీఫ్‌కోచ్ ఆర్‌కె.యతిరాజ్, జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి చంద్రశేఖర్, కోశాధికారి ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రధాన లక్ష్యం



**కోవూరు, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో ఆయుష్మాన్ భవ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి తెలిపారు. కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో శుక్ర వారం ఆయుస్మాన్ భవ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా వైద్య రంగంలో వినూత్న మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. ఆరోగ్య శ్రీ, 108 అంబులెన్స్ ఏర్పాటు చేసి కార్పొరేట్ వైద్యం కూడా పేదలకు అందించేలా దృష్టి పెట్టారన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అదేబాటలో పయనిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో సైతం ప్రజల ముంగిటికే వైద్యసేవలు అందించేలా పీపుల్స్ క్లినిక్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారన్నారు. తద్వారా వైద్యులే రోగుల ఇంటికి వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించడమే కాకుండా వారికి అవసరమైన మందులు కూడా ఉచితంగా అందించేలా చర్యలు తీసుకున్నారన్నారు. ప్రస్తుతం కేంద్రం లోని ప్రధానమంత్రి నరేంద్రమోడీ, రాష్ట్రంలోని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిలు పేద ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు అవ గాహన కల్పించడమే కాకుండా వారంలో ఒక రోజు ప్రజలకు గర్భకోశ వ్యాధులు, చిన్న పిల్లల వ్యాధులు సంబంధించి వైద్యులచే ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. ప్రజలు ఈ శిబిరాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆసుపత్రి సూపరిం టెండెంట్ డాక్టర్ విజేత, వైద్యులు డాక్టర్ వెంకటాచలపతి గౌడ్, పెంచలయ్య, ఎంపీపీ పార్వతి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు అనూప్‌రెడ్డి, ఉప సర్పంచ్ మైనుద్దీన్, ఎంపీటీసీ సభ్యులు రాజగోపాల్, మండల సచివాలయ కన్వీనర్ ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## స్పందన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలి



**కోవూరు, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :** స్పందన కార్యక్రమంలో వచ్చే అర్జీల పరిష్కారంలో సచివాలయ ఉద్యోగులు సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సకాలంలో ఆ సమస్యలు పరిష్కరించేలా చొరవ తీసుకోవాల్సిన అవసరం ఉందని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరు గ్రామ సచివాలయంలో శుక్ర వారం ఆయన స్పందన అర్జీలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పందనలో వచ్చే అర్జీలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయడమే కాకుండా ప్రత్యేక రిజిస్టర్‌లో వా టిని నమోదు చేయాలన్నారు. వీటితో పాటు ఆ అర్జీలకు తగు పరిష్కారం చూపేలా చొరవ తీసు కోవా లన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివకుమార్, గ్రామ రెవెన్యూ అధికారి ప్రసాద్, సచివాలయ ఉద్యోగులు వలంటీర్లు ఉన్నారు.

## పాడి రైతులకు మెరుగైన సేవలు అందించేలా ప్రత్యేక దృష్టి



**కోవూరు, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :** కోవూరు పశు సంవర్ధక శాఖ సబ్ డివిజన్ పరిధిలోని కోవూరు, విడవలూరు మండలాలకు సంబంధించి పశు వైద్యులు, పశు సహాయకులు, పాడి రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య అన్నారు. స్థానిక కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పశు వైద్యశాల సమావేశ మందిరంలో సబ్ డివిజన్ పరిధిలోని రెండు మండలాలకు సంబంధించి పశు వైద్యులు, సహాయకులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం ప్రతి రైతుభరోసా కేంద్రానికి పశువులకు సంబంధించిన మందులను పంపడం జరిగిందన్నారు. ప్రతి ఆర్‌బీకే పరిధిలో పశు సహాయకులు పాడి రైతులతో మమేకమై సీజనల్ వారీగా వచ్చే వ్యాధులపై వారికి అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా మేలుజాతి పశు ఉత్పత్తిపై పాడి రైతుల్లో అవగాహన కల్పించి ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై వారికి వివ రించాలన్నారు. పశు సహాయకులు వారికి కేటాయించిన విధులు, బాధ్యతలను సక్రమంగా నిర్వహిం చా లన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం చూపే వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. నెలవారీ సమీక్ష నిర్వహించారు. పశు వైద్యులు డాక్టర్ చంద్రమోహన్, రాజేశ్వరి, పశు సహాయకులు ఉన్నారు.

## రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది



**కోవూరు, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :** రైతుల సంక్షే మానికి జగన్‌మో హన్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి తెలిపారు. కోవూరు మం డలం గుమ్మలదిబ్బలోని రైతుభరోసా కేంద్రంలో శుక్రవారం రైతులకు పచ్చిరొట్ట విత్తనాలను సబ్సిడీపై అం దించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు రానున్న రబీ పంటను దృష్టిలో పెట్టుకుని నేల ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు పచ్చిరొట్ట విత్తనాలను పూర్తిస్థాయిలో ఉప యో గించుకోవాలన్నారు. భూమిలోని చౌడు తగ్గించుకొనుటకు భూమికి కావాల్సిన సేంద్రీయ కర్బనాన్ని అందించే అన్ని పోషకాలు సమృద్ధిగా భూమికి అందించేందుకు పచ్చిరొట్ట విత్తనాలు ఎంతగానో ఉపయోగపడ తా యన్నారు. 50 శాతం సబ్సిడీతో వీటిని అందజేయడం జరుగుతుందని, రైతులు వీటిని తమ పొలంలో వేసుకుని నేల సామర్థ్యాన్ని పెంచుకోవాలన్నారు. కోవూరు మండలంలోని అన్ని రైతుభరోసా కేంద్రాల్లో ఈ పచ్చిరొట్ట విత్తనాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో వనయవసాయ సహాయ సంచాల కులు సుజాత, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి పలు సూచనలు చేశారు. అనంతరం రైతులకు 50 శాతం సబ్సిడీతో పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేశారు. ఉపసర్పంచ్ మైనుద్దీన్, నేతలు సుధాకర్, అనూప్‌రెడ్డి, రైతులు ఉన్నారు.

## పశు విజ్ఞాన బడిని సద్వినియోగం చేసుకోవాలి

**కోవూరు, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :** ప్రతి రైతుభరోసా కేంద్రం పరిధిలో ఉన్న పాడి రైతులు పశు విజ్ఞాన బడి కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య తెలిపారు. స్థానిక శాంతినగర్‌లో ఉన్న పశు వైద్యశాలలో శుక్రవారం రైతులకు పశు విజ్ఞాన బడి కార్యక్రమంలో భాగంగా పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ద్వారా పడి రైతులకు అనేక వినూత్న పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. వీటిని వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా మేలుజాతి పశు ఉత్పత్తిపై దృష్టి సారించి రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా పెయ్యదూడల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా సీజన్‌లో వచ్చే వ్యాధులపై రైతులకు అవగాహన కల్పించి చూడి పశువులకు పలు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సజ్జాద్, పశు సహాయకులు, రైతులు ఉన్నారు.

## రెండు రోజుల్లో రాముడుపాలెంకు బస్సు ఏర్పాటు చేస్తాం

**ఇందుకూరుపేట, సెప్టెంబరు 22,ప్రభాతవార్త** మండలంలోని రాముడుపాలెం, పల్లెపాలెం గ్రామానికి సుమారుగా 10సంవత్సరాలుగా రోడ్డు ఉన్నా బస్సు సౌకర్యం లేదని గ్రామకాపులు జనసేన పార్టీ సమన్వయకర్త గుడి హరికుమార్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. ఇందుకూరుపేట మండల కేంద్రంలో గ్రీవెన్స్‌డే జరుగుతుందని తెలిసి జనసేన నేతలతో కలిసి జేసీకి అర్జీ ఇవ్వడం జరిగింది. వెంటనే స్పందించిన జేసీ ఆర్టీసీ డీఎంతో మాట్లాడి రెండు రోజుల్లో బస్సును ఏర్పాటు చేయమన్నారు. ఈ తంతు రెండు రోజులు క్రితం జరిగింది. అనంతరం శుక్రవారం ఆర్టీసీ డిపో మేనేజర్ పిలుపు మేరకు వారు వెళ్లి కలిశారు. మేనేజర్ రెండు రోజులలో బస్సును ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. చిరంజీవి యువత రాష్ట్ర నాయకులు వై. రవికుమార్, మండల నాయకులు మోహన్‌రెడ్డి, మాధవ్‌రెడ్డి, వెంకటరావు, జనసైనికులు పాల్గొన్నారు.

## బైబిల్ వ్యతిరేకి జగన్



**నెల్లూరు సెప్టెంబర్ 22, ప్రభాతవార్త-వైద్యం** నేను క్రైస్తవుడిని అని చెప్పుకుంటున్న జగన్ బైబిల్ గ్రంధానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నాడని తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాసు ఆరో పించారు. శుక్రవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో స్వామిదాసు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ శత్రువులను ప్రేమించు కీడును బ్రతి కించకు అన్న బైబిల్‌లోని వాఖ్యాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ ఆ గ్రంధానికి వ్యతిరేకంగా పరిపాలన చేస్తు న్నాడన్నారు. దేవుని దయవల్ల సీఎం పదవి వచ్చిందని చెపుతున్న జగన్ రాష్ట్రంలో అరాచకాన్ని పెంచి పోషిస్తున్నాడన్నారు. నిరాధారమైన ఆరోపణలతో టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుని అక్రమంగా కేసు లో ఇరికించాడని విమర్శించాడు. వేల, లక్షల కోట్ల ఆస్తులు కలిగి ఆర్థిక నేరగాడుగా ప్రపంచవ్యాప్తంగా పేరు పొందిన జగన్ ఆనాడే క్రైస్తవానికి తిలోదకాలు ఇచ్చాడన్నారు. అలాంటి వ్యక్తి సీఎం పదవికి అనర్హుడన్నారు. చంద్రబాబు హయాంలోనే క్రిస్టియన్స్‌కి 11సంక్షేమ పథకాలను ఇచ్చాడని జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత ఆ సంక్షేమ పథకాలను తుంగలో తొక్కాడన్నారు. చంద్రబాబుకు వస్తున్న ప్రజాధరణ చూసి ఓర్వలేని జగన్ తప్పుడు కేసులతో చంద్రబాబుని జైలుకు పంపించాడన్నారు. ఈ సమావేశంలో ఊరందూరు సురేంద్రబాబు, నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు భరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి బంధకాలు తొలగాలి



**నెల్లూరు సెప్టెంబర్ 22, ప్రభాతవార్త-టౌన్** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకి ఎదురౌతున్న ప్రతి బంధకాలు తొలగాలని, రాజకీయ కుట్రలను తిప్పికొట్టే విధంగా ఆ భగవం తుడు ఆయనకు శక్తిని ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కోరుకు న్నారు. శుక్రవారం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో చంద్రబాబునాయుడు జైలు నుండి విడుదలవ్వాలని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో 10వ రోజు బంధ విమోచనయాగం కార్యక్రమాన్ని శ్రీధర్‌రెడ్డి, గిరిధ ర్‌రెడ్డిలు చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ కోట్లాదిమంది ప్రజల ఆశీస్సులతో ప్రపంచంలో ఉండే తెలుగువారంతా చంద్రబాబు కోసం చేస్తున్న పోరాటాలు, పూజలు ఫలించాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుడిని కోరుకుంటున్నానన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా ప్రజల ఆశీస్సులతో చంద్రబాబు సీఎం అవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ తడకపల్లి సుధారవీంద్ర, రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య, జిల్లా అధికార ప్రతినిధి సాబిర్‌ఖాన్, కనపర్తి గంగాధర్, జి మధు సూ దన్‌రెడ్డి, వనజారెడ్డి, హజరత్‌నాయుడు, షంషుద్దీన్, సీ సాయిసునీల్, బి పురుషోత్తం యాదవ్, ఒట్టూరు సురేంద్రయాదవ్, వి రమేష్‌చౌదరి, పఠాన్ జాఫర్‌ఖాన్, సిహెచ్ లక్ష్మిరెడ్డి, ఎన్ సింహాచలం, రంగయ్య, మునీర్, అంకోష్‌నాయుడు, కె భాస్కర్‌నాయుడు, ఆర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపినేత పున్నపు శేషయ్య ఘననివాళి



**పొదలకూరు సెప్టెంబర్ 22 ప్రభాతవార్త** పట్టణంలో గత 30 సంవత్సరాలుగా బిజెపి అభివృద్ధికి విశేష కృషి చేసిన బిజెపి సీనియర్‌నేత పున్నపు ఆదిశేషయ్య మృతి తీరని లోటు అని బిజెపి నేత మిడతల రమేష్ పేర్కొన్నారు. గత కొంతకాలంగా శేషయ్య వృద్ధాప్య సమస్యలు అనారోగ్యంతో బాధపడుతు శుక్రవారం మృతి చెందిన విషయం తెలుసుకున్న బిజెపినేతలు రాచపూటి ధనుంజయరావు సంఘన పెంచలరెడ్డి, చింతగింజల సుబ్రమణ్యం,కళ్ళు బాస్కర్ పోలేరమ్మ దేవస్థానం మాజీ చైర్మన్ పిపి ఎస్ .ప్రసాద్ ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మిడతల రమేష్ మాట్లా డుతు పొదలకూరు పట్టణ అధ్యక్షులుగా అనేక సంవత్సరాలు పనిచేసిన ఆదిశేషయ్య పొదలకూరులో బిజెపి అంటేనే ఆదిశేషయ్యగా గుర్తింపు పొందారని పార్టీకి ప్రజలకు ఆయన అందించిన సేవలు వెలకట్టలేనివని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తు వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢసానుభూతిని తెలియజేశారు.

## నా కొడుకు, కోడలు నన్ను ఇబ్బంది పెడుతూనే ఉన్నారు... పోలీసులు కాపాడాలి




**కావలి, సెప్టెంబరు 22 ప్రభాతవార్త** నా కొడుకు, కోడలు నన్ను ఇబ్బంది పెడుతూనే వున్నారని పోలీసులు నన్ను కాపాడాలని కావలి అరుంధతీ పా ళెంకు చెందిన చేవూరు జయలక్ష్మి తెలిపారు. కావలి రైల్వే రోడ్డులోని జర్న లిస్ట్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. తన భర్త చనిపోవడంతో ఇంట్లోకి కొడుకు, కోడలు అక్రమంగా చొరబ డ్డారన్నారు. తల్లినైన నన్ను తిడుతూ బయటకు పంపించేసి ఆ ఇంటిని సొంతం చేసుకోవాలని చూస్తున్నారన్నారు. ఈ విషయమై కావలి ఒకటవ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని తెలిపారు. దీంతో సిఐ శ్రీనివాసరావు, ఎస్ఐలు నా కొడుకు, కోడల్ని పిలిపించి సమస్యను సానుకూలంగా పరిష్కరించుకోమని, తల్లి వుండగా మీకెలా ఇప్పుడు ఆస్తి వస్తుందని ప్ర శ్నించారన్నారు. ఆమెను ఎవరు చూస్తే వారికి రాసిస్తుందని అంతవరకు ఎవరు కూడా ఆమె నుండి ఆస్తిని లాక్కోవడం కానీ లేదా అక్రమంగా చొరబడడం కుదరదని మీరు ఆమె మాట వినాలని వారికి చెప్పడం జరిగిందన్నారు. దీంతో ఆగ్రహించిన తన కొడుకు భార్య మాటలు విని నాపై పరుషపదజాలంతో మాట్లా డడమే కాకుండా కర్రలతో దాడులు చేసేందుకు కూడా వెనుకాడమని హెచ్చరించారని వాపోయారు. నా కొడుకు, కోడలు ఈ విషయంపై పోలీస్ స్టేషన్‌లో తేల్చుకునేందుకు రాగా పోలీసులు ఆమెకు హక్కులు వున్నాయని తెలిపారన్నారు. చేసేదిలేక వత్తాసు పలకడానికి వచ్చిన నాయకులు పోలీసులపై అభియోగాలు మోపడం సరికాదన్నారు. నా విషయంలో పోలీసులు నాకు అన్ని విధాల సహకరిస్తున్నారన్నారు. న్యాయం నా వైపు వుండడంతో సహించలేని నా కొడుకు, కోడలు కొంతమందిని వెంటేసుకుని తిరుగుతూ నాపై జులుం ప్రదర్శిస్తున్నారని తెలిపారు. నా భర్త ఇంటిలో నేను ప్రశాంతమైన జీవితం కూడా గడపలేని దుర్భరస్థితికి లాగుతున్నారని పోలీసులు నాకు రక్షణ కల్పించాలని ఆమె వేడుకున్నారు.

## సచివాలయలని,ఆకస్మికంగా తనీఖి



**సీతారామపురం సెప్టెంబర్ 22 ప్రభాతవార్త** సీతారామపురం మండలంలోని నారాంరెడ్డిపల్లి సచివాలయం,పబ్బులేటిపల్లి సచివాలయం,తహసిల్దారు ఎం.వికె సుధాకర్‌రావు ఆకస్మికంగా తనీఖి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు సచివాలయ సిబ్బంది విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సిబ్బంది బయోమెట్రిక్ హాజరు విధిగా వేయాలని ప్రతి రోజు సాయింత్రం 3 గంటల నుండి 5 గంటల వరకు స్పందన కార్యక్రమం నిర్వహించాలని అన్నారు.అలాగే ప్రజలకు అందుబాటులో ఉంటు మెరుగైన సేవలు అందించాలని అన్నారు.పలు సమస్యలపై సచివాలయాలకు వస్తున్న ప్రజల పట్ల సిబ్బంది మర్యాదపూర్వకంగా మెలిగి వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.అనంతరం పలు రిజిష్టర్లు పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు సలహాలు అందించారు.ఈకార్యక్రమంలో పంచాయితీ సె క్రటరీ,విఆర్ఓలు, వెల్ఫేర్,తదితరులు పాల్గోన్నారు.

## చంద్రబాబు అరెస్టుకు వ్యతిరేకంగా ఎస్.సి.,ఎస్.టీ నేతల దీక్షలు



**రాపూరు,సెప్టంబరు22ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతియ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా రాపూరు మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీని యర్ నాయకులు శుక్రవారం రిలే ధీక్షలను నిర్వహించారు.వెంకటగిరి మాజీ ఏమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు, పార్టీ రాష్ట కార్యదర్శి గంగోడు నాగేశ్వర రావు నివాసంలో వెంకటగిరిలో ఈ దీక్షలను నిర్వహించారు. రాజకీయ కక్షతో అక్రమంగా అరెస్ట్ చేసిన నారా చంద్రబాబు నాయుడును వెంటనే విడుదల చేయాలనీ ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.రాష్ట ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి కక్ష పూరితంగా 14 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా చేసిన నారా చంద్రబాబు నాయుడును అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపినట్లు తెలిపారు. ఇప్పటికైనా చంద్రబాబు నాయుడు వెంటనే విడుదల చేయాలని వారుడీమాండ్ చేశారు. ఈ దీక్షలలో తిరుపతి పార్లమెంట్ ఉపాధ్యక్షుడు కోండ్లపూడి రాఘవ రెడ్డి, రాష్ట ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పచ్చిగళ్ల రత్నం తదితరులు వున్నారు.

## రాపూరు కాపువీధిలో వైభవంగా వినాయక నిమజ్జనోత్సవం

**రాపూరు,సెప్టంబరు22ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరు కాపువీధిలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ గణపతికి శుక్రవారం రాత్రి నిమజ్జనోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామి వారికి ప్రత్యేక పూజలునిర్వహించారు. మద్యాహ్నం కాపువీధికి చెందిన వెలుగోటి శ్రీనివాసుల రెడ్డి దంపతులు ఉభయ కార్యక్రమం నిర్వహించారు.సాయంత్రం నిమజ్జనోత్సవం సందర్భంగా అభీద్ అనే ముస్లీం భక్తుడు ఉభయ కర్తగా వ్యవహరించారు. అనంతరం గణనాధునికి పూజలు నిర్వహించి ట్రాక్టర్‌పై వుంచి గ్రామంలో గ్రామోత్సవం నిర్వహించారు. నిమజ్జనోత్సవం సందర్భంగాడిజేల సౌండ్స్‌కు యువకులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ గణపతి బప్పా మోరియా అంటూ నినాదాలు చేస్తూ సంబరాలు చేసుకున్నారు. అనంతరం గూడూరు మార్గంలో వున్న తెలుగుగంగ కాలువలో నిమజ్జనోత్సవం నిర్వహించారు.శివాలయంలో వున్న గణనాదుని వద్ద మద్యాహ్నం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## సిద్దవరం తలారీ జయరామయ్య మృతి

**రాపూరు,సెప్టంబరు22ప్రబాతవార్త** రాపూరు మండలం లోని సిద్దవరం గ్రామా రెవెన్యూ తలారి శ్రీ పురం జయ రామయ్య శనివారం మృతి చెందాడు. తలారి మృతి విషయం తెలుసుకున్న రాపూర తహశిల్ధార్ ప్రసాద్, డిప్యూటీ తహశిల్దార్‌లు మృతుని గ్రామమైన సిద్దవరం వెల్లి ఆయన బౌతిక కాయాన్ని సందర్శించి నివాళుల ర్పించారు అనంతరం మృతుని కర్మకాండల నిమిత్తం ప్రభుత్వ సాయాన్ని వారి కుటుంబ సభ్యులకు ఆందజేశారు. వీరి వెంట పంచాయితీ కార్యదర్శి చెంచయ్య, విఆర్ఓలు వున్నారు.

## జిల్లా స్థాయి క్రీడా పోటీలకు గుడ్‌షపర్డ్ విద్యార్థులు

**రాపూరు,సెప్టంబరు22ప్రభాతవార్త** జిల్లా స్థాయి క్రీడా పోటీలకు రాపూరులోని ఇంగ్లీషు మీడియం పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ రాజారత్నం శుక్రవారం తెలిపారు. మండల స్థాయి పోటీలలో గెలుపొందినపాఠశాలకు చెందిన డి. చైతన్య 200 మీటర్ల పరుగు పందెంలో, లాంగ్ జంప్‌లో జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనాడన్నారు.అండర్ 14 విభాగంలో వి. వర్షిత్,జి.మోహన్,ఎస్.సందీప్,పి.ఆద్నన్,పి.అప్‌తాబ్,వి.పార్థు, డి. చైతన్య, యం.మౌళి,డి. చైతన్యలు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కాగా అండర్ 17 విభాగంలో పి.సందీప్ ఎంపికైనట్లు వారు తెలిపారు.జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్,ఇరత ఉపాధ్యాయులు అభినందించారు.

## నాసిరకం మద్యం సరఫరా చేసి పేద ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న సియం జగన్



**కావలి, సెప్టెంబరు 22 ప్రభాతవార్త** నాసిరకమైన మద్యాన్ని సరఫరా చేసి పేద ప్రజల ప్రాణాలతో చెలగా టమాడుతూ డబ్బులను దోచుకుంటున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇనాచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు దుయ్యబట్టారు. టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ మాలేపాటి ఆధ్వర్యంలో కావలి టిడిపి కార్యాలయం వద్ద చేపట్టిన రిలేనిరాహారదీక్షలు శుక్రవారం నాటికి 9వ రోజుకు చేరుకున్నాయి. 72 సంవత్సరాల మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని రాత్రికి రాత్రి అక్రమంగా అరెస్ట్ చేయడం దారుణమన్నారు. సియం జగన్మోహన్‌రెడ్డి కొత్తకొత్త లిక్కర్ బ్రాండ్లను తీసుకొచ్చి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారన్నారు. అక్రమ లిక్కర్ కేసులో కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డికి ప్రమేయం లేదా అని ప్రశ్నించారు. చంద్రబాబు కాలంలో ప్రారంభించిన అభివృద్ధి పనులు అన్నింటిని కూడా జరగకుండా నాశనం చేసిన ముఖ్యమంత్రి జగన్మోహ న్‌రెడ్డి అన్నారు. రాకరాక జిల్లాకు ఎయిర్‌పోర్టు వస్తే దానిలో గ్రావెల్‌ని తవ్వి తరలించి ఇసుకను స్టాక్ చేసి పెట్టినట్లుగా గ్రావెల్‌ను ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అక్రమంగా స్టాక్ చేసి అక్రమార్జన చేస్తున్నా రన్నారు. టిడిపి పాలనలో రైతులను అన్ని విధాలుగా ఆదుకున్నామన్నారు. కావలి నియోజకవర్గాన్ని దోచేసు న్న అవినీతిపరుడు ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. తోక పార్టీలు అంటున్నావని రానున్న ఎన్నికలలో ఆ తోక పార్టీలే తాట తీస్తాయని హెచ్చరించారు. ఇప్పటి వరకు కావలి నియోజకవర్గంలో అభివృద్ధిని టిడిపి నాయకులు అడ్డుకుంటున్నారని చెప్పి అసెంబ్లీలో మాత్రం కావలి అభివృద్ధికి నిధులు ఇవ్వండని ఎమ్మెల్యే ప్రతాప్‌కుమారెడ్డి మాట్లాడడం ప్రజలు గమనించారన్నారు.సైకో ముఖ్యమంత్రి కావలికి వచ్చి 55 కోట్ల రూ పాయలు ప్రకటించడం జరిగిందని దానికి ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి వత్తాసు పలికాడని ఈ కోట్ల నిధులు ఎక్కడికి పోయాయని మాలేపాటి ప్రశ్నించారు. అభివృద్ధి చేసి చూపించలేక టిడిపిపైన, ప్రతిపక్షాలపైన పడడం ఎంతవరకు సమంజసమన్నారు. మా పాలనలో చేసిన అభివృద్దే కావలి నియోజకవర్గంలో కనపడుతుందని వైసిపి పాలనలో ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. 2024 ఎన్నికలలో సియం జగన్మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డిలకు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, టిడిపి నాయకులు బీద గిరిధర్, తటవర్తి వాసు, ఉప్పాల శ్రీనివాసులు, తెలుగుయువత నాయకులు, యువత విభాగం సభ్యులు, నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మేకపాటి స్వలాభం కోసమే విమర్శలు

**వింజమూరు,సెప్టెంబర్22,ప్రభాతవార్త:** ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి తన స్వలాభం కోసమే నేడు ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని వింజమూరు వైఎస్ఆర్‌సిపి కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే చంద్రశేఖర్‌రెడ్డిని వైఎస్ఆర్ కుటుంబం ఆదరించి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచేందుకు సహకరిస్తే నేడు ఎమ్మెల్యే తన స్వార్థం, స్వలాభం కోసం పార్టీకట్టుబాట్లను మీరి ఎమ్మెల్సీ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ చేసి పార్టీ నుండి బహిష్కరించబడిన విషయం విదితమేనన్నారు. నేడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ప్రభుత్వం దుర్మార్గంగా అరెస్ట్ చేసిందని ముఖ్యమంత్రిని విమర్శించడం మేకపాటికే చెల్లుతుందన్నారు. గత 23సంవత్సరాలుగా మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి చంద్రబాబు నాయుడు దుర్మార్గుడు, వెన్నుపోటుదారుడు , 600అబద్ధాలు ఆడి అధికారం చేపట్టి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశాడని ఎవరూ దూషించనంతంగా నాడు విమర్శించి నేడు చంద్రబాబు నాయుడు పెద్దమనిషి, అభివృద్ధి ప్రధాత ఆయన్ను జైలుకు పంపడం హాస్యాస్పదంగా ఉందన్నారు. చంద్రశేఖర్‌రెడ్డిని ఆదిరించిన వైఎస్ఆర్ కుటుంబాన్ని మరచి ఏరుదాటిన తర్వాత తెప్పతగలేసిన చందంగా ఉందన్నారు. నియోజకవర్గ ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని, ఎమ్మెల్యే చెప్పినంతమాత్రాన చంద్రబాబు నిర్దోషి కాదన్నారు. మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావ్ స్కిల్‌డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు నిర్దోషి అని అన్ని ఆధారాలు ఉన్నాయని మాట్లాడుతున్నాడని బాబును నిర్దోషిగా బయటకు తెచ్చుకోవాలన్నారు. 2014లో వైఎస్ఆర్ కుటుంబ సభ్యులు అతి విశ్వాసం వలన మీరు గెలిచారే తప్ప ఉదయగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ కుటుంబానికి కంచుకోట అన్నారు. ఏనాడు కూడా టిడిపి గెలిచేదే లేదన్నారు. ఇకనైనా బొల్లినేని, మేకపాటి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడితే మంచిదని హితవుపలికారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు , మాజీ మండల కన్వీనర్లు గువ్వల కృష్ణారెడ్డి, మద్దూరు లక్ష్మీప్రసాద్‌రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు పోలుబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, ఆనంగి రాజేష్ యాదవ్, మాజీ ఎంపిటిసి సభ్యులు రొద్దా కొండయ్య, మాజీ సొసైటీ డైరెక్టర్ కొండపల్లి రమేష్, నాయకులు నల్లగొండ్ల రాయుడు, బండి కృష్ణారెడ్డి, గాలి శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే గేటు వద్ద అసౌకర్యం కలిగితే సిబ్బందిని సంప్రదించండి

**బిట్రగుంట, సెప్టెంబరు 22 ప్రభాతవార్త** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని బిట్రగుంట 144 ఎల్‌సి గేటు వద్ద గేటు వేస్తే గంటల తరబడి వేచి వుండాల్సి వస్తుందని ఇటీవల ఒక వ్యక్తి రైల్వే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాడు. ఆ ఫిర్యాదుని పురస్కరించుకొని ఎడిఆర్‌యం శ్రీనివాసరావు వివరణ ఇస్తూ ఎల్‌సి గేటు 144వ వద్ద ప్రయాణికుల భద్రత కోసం రైలు వెళ్లేటప్పుడు గేటు మూతవేస్తారని అయితే రైలు వెళ్లిన తర్వాత గేటు తీయడంలో జాప్యం జరిగితే సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు. ఫిర్యాదుదారుడి ఫిర్యాదును పరిగణలోకి తీసుకొని సంబంధిత శాఖకు తగు సూచనలు ఇచ్చినట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారు.

## మండల వైసిపి కన్వీనర్ రఘు ఆధ్వర్యంలో అన్నదానం



**బిట్రగుంట, సెప్టెంబరు 22 ప్రభాతవార్త** బోగోలు మేజర్ పంచాయతీలోని యాదవపాళెంలో శ్రీ కోదండరామస్వామి దేవస్థానం వద్ద ఏర్పాటు చేసిన గణేష్ ప్రతిమ వద్ద మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు యాదవ్ భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. యాదవపాళెంలోని గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఐదు రోజులు ఉత్సవాలు నిర్వహించిన అనంతరం చివరిరోజు వీరరఘు ఉభయకర్తగా వ్యవహరించి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో నిర్వాహక కమిటీ సభ్యులతో పాటు యాదవపాళెం యూత్ కమిటీ పాల్గొన్నారు.

## ఘనంగా గణేష్ నిమజ్జన కార్యక్రమం



**బిట్రగుంట, సెప్టెంబరు 22 ప్రభాతవార్త** బోగోలు మండంలోని తాటిచెట్లపాళెం సముద్ర తీర ప్రాంతాన శుక్రవారం ఘనంగా గణేష్ విగ్రహ నిమజ్జన కార్యక్రమం జరిగింది. అత్యంత కోలాహలంగా వివిధ గ్రామాల నుంచి ఊరేగింపుగా వచ్చిన గణేష్ విగ్రహాలను సముద్రంలో నిమజ్జనం చేశారు. ఈ ఏడాది పర్యావరణ పరిరక్షణలో భాగంగా అందరికి ఆదర్శంగా వుండాలనే ఉద్దేశంతో బోగోలు రాజ వీధిలోని స్వర్గీయ అమరా బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీ షిర్డీ సాయిబాబా మందిరం వద్ద మట్టి వినాయక ప్రతిమను నెలకొల్పి ఊరేగింపుగా సాయి సేవకుల ఆధ్వర్యంలో తాటిచెట్లపాళెం సముద్ర తీర ప్రాంతంలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమం ట్రస్ట్ ప్రతినిధి డాక్టర్ ఆనందసాగర్ ఆధ్వర్యంలో జరిగింది.

## గౌరవరంలో జగనన్న ఆరోగ్య సురక్షపై శిక్షణ



**కావలి రూరల్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం గౌరవరం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై శుక్రవారం ఎస్ఎల్‌వో అభినవ్, ఎంఎల్‌వో మనోజ్‌లచే శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో వాలంటీర్లకు జగనన్న ఆరోగ్య సురక్షకు సంబంధించి యాప్‌ను డౌన్‌లోడ్ చేయడం, ఎఎన్‌యంలతో కలిసి వారు సర్వే చేయడం ఏ విధంగా చేయాలి తదితర విషయాలు గురించి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండల జెసిఎస్ కన్వీనర్ నాగన్నగారి శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి రవిచంద్ర, వాలంటీర్లు, ఎఎన్‌యంలు పాల్గొన్నారు.

## లక్ష్మీపురంలో పలువురిని పరామర్శించిన మాలేపాటి



**కావలి రూరల్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం అన్నగారిపాళెం పంచాయతీ లక్ష్మీపురం గ్రామానికి చెందిన మామిడి జానయ్య మృతి చెందగా కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు శుక్రవారం ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదే గ్రామానికి చెందిన ఆవుల శివ ఇటీవల ప్రమాదానికి గురై విశ్రాంతి తీసుకుంటున్న నేపథ్యంలో మాలేపాటి ఆయనను పరామర్శించారు. కావలి పట్టణం 14వ వార్డులో ముసునూరుకు చెందిన చేనుబోయిన మాల్యాద్రికి సంబంధించిన గడ్డి వామి పూర్తిగా దగ్ధం కావడంతో మాలేపాటి కాలిపోయిన గడ్డివామిని పరిశీలించి వారికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండల టిడిపి అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, జిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరినాయుడు, కావలి పట్టణ, రూరల్ రైతు విభాగం అధ్యక్షులు చిట్టాబత్తిన మాల్యాద్రి, పులి సుధాకర్, మామిడి వెంకట రమణయ్య, కమతం శ్రీను,స్వర్ణ మహేష్, మాల్యాద్రి, మాధవ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఎస్పీని అభినందించిన అట్రాసిటీ కమిటీ సభ్యుడు పోలవరపు



**కోవూరు, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :** కోవూరు మండలం పాటూరు గ్రామానికి చెందిన జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ కమిటీ సభ్యుడు పోలవరపు సుబ్బరాయుడు శుక్రవారం జిల్లా ఎస్పీ డాక్టర్ తిరుమలేశ్వరరెడ్డిని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి బొకేతో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన పలు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. అందుకు ఎస్పీ స్పందిస్తూ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెడతామని చెప్పారు.

## అదనపుటైరు ఊడిపడి ఆటోబోల్తా ఇద్దరికి గాయాలు



**జలదంకి, సెప్టంబర్22,ప్రభాతవార్త:** రన్నింగ్‌లోవున్న ఆటో లోనుండి అదనపుటైరు ఊడిపడడంతో ఆటో అదుపుతప్పి బోల్లాపడిన సంఘటన లో ఇద్దరు మహిళాప్రయాణీకులకు గాయాలైన ఉదంతం జలదంకి పోలేరమ్మ గుడిసమీపంలో కె.యురోడ్‌పై జరిగింది. దీనికి సంబంధించి స్ధానికుల కదనంమేరకు మండల పరిధిలోని సోమవరప్పాడుకు చెందిన ఆటో శుక్రవారం కావలినుండి గ్రామానికి వెళుతుంది.జలదంకికి సమీపిస్తున్న సమయంలో స్టెపినిటైరు ఊడిపడింది .దీంతో ఆటైరు ఆటోచక్రాలు ఎక్కడంతో ఒక్కసారిగ కుదుపునకు గురై బోల్లాపడిందిదీంతో అందులో ప్రయాణిస్తున్న బ్రాహ్మణక్రాకకు చెందిన కావమ్మ,జమ్ములపాళెం వాసి పద్మకు గాయాలైనాయి.చుట్టుప్రక్కలవారు పరుగునవచ్చి క్షతగాత్రులను పరామర్శించారు.108 అంబులెన్స్‌కు సమాచారమందించారు.చికిత్సకై కావలి ఏరియావైద్యశాలకు తరలించారు.విషయం తెలుసుకున్న ఎస్.ఐ ఆదిలక్ష్మి తనసిబ్బందితో హుటాహుటిన సంఘటనా స్తలానికి వచ్చి పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకుంది. కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు తెలియజేసింది.

## స్థాయి మరిచి మాట్లాడుతున్నావ్ శేఖరయ్య



**వరికుంటపాడు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :** నీ స్థాయి కి మించి మా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విమర్శిస్తున్నావ్ అంటూ ఉదయగిరి శాసన సభ్యులు మేకపాటి చంద్ర శేఖర్ రెడ్డి తీరుపై మాజీ ఎఎంసి చైర్మన్ షేక్ అలీ అహ్మద్ విరుచుకుపడ్డారు. వరికుంటపాడు లోని మండల సచివాలయాల కన్వీనర్ బి.వెంకటేశ్వర్లు రెడ్డి నివాసంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మేకపాటి పై వైసిపి నేతలు విమర్శలు గుప్పించారు.రెండు రోజుల క్రిందట ఎమెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ని విమర్శించడం పై మాజీ ఎఎంసి చైర్మన్ అలీ అహ్మద్ శేఖరయ్య మీకు రాజకీయ భిక్ష పెట్టింది వైఎస్ఆర్ కుటుంబం అనే విషయాన్ని మరిచి పోవద్దు అంటూ దుయ్యబట్టారు.జగన్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదనీ ,వైఎస్ కుటుంబం అండదండలతోనే మీరు నాలుగు తూర్లు ఎమ్మెల్యే గెలిచారనీ మీరే ప్రతి వేదికపై నినదించారనీ,ఉదయగిరి నియోజకవర్గంలోని ప్రజలందరూ రాజశేఖర్ రెడ్డి కుటుంబం వలనే మీకు అండగా నిలిచారనీ,నియోజకవర్గంలోనీ 54 మంది నాయకులు మీకు సీటు ఇవ్వద్దు అనీ జగనన్నకు చెప్పినా ,మీకు రాజకీయ భిక్ష పెట్టి ఉదయగిరి సీటు ఇచ్చి,ఆర్థికంగా తోడ్పాటు నిచ్చి అత్యధిక మెజారిటితో గెలిపిస్తె మీరు తప్పు దోవ పట్టి ఎమ్మెల్సీ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ పాల్పడి,వైసిపి కి అన్యాయం చేశావన్నారు.చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యం లా బయటకు వస్తారనీ మీరు అనడం సిగ్గు చేటు అన్నారు.గతం లో మీరే చంద్రబాబును అనేక పర్యాయాలు ఆరు వందల అబద్దాల కోరు అనీ,మాయమాటలు చెప్తుతున్నారు అంటూ విమర్శించి,నేడు ఆయన చెంత చేరడం తప్పుడు మార్గం అనీ మీరే తెలుసుకుంటారంటూ హీత బోద పలికారు.ఉదయగిరి నియోజకవర్గ ప్రజలు చూస్తూ ఊరుకోరు అనీ త్వరలోనే గుణపాఠం చెప్తరన్నారు.మీ స్థాయి నీ మించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ని విమర్శిస్తే ఊరుకోమనీ,వైసిపి కార్యకర్తలు గట్టిగానే సమాధానం చెపుతారన్నారు.ఉదయగిరి ప్రజలకు వెన్నుపోడిచిన మీరా మా జగన్నను విమర్శించేది అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.ఈ సమావేశంలో మాజీ మండల కన్వీనర్ మందలపు తిరుపతి నాయుడు ,వైకాపా జిల్లా ఈసి మెంబర్ మాగంటి శ్రీనివాసులు,వైస్ ఎంపీపీ చెంచల మధు,మండల సచివాలయాల కన్వీనర్ బొద్దు వెంకటేశ్వర్లు రెడ్డి ,సర్పంచ్ లు పేర్లంపాటి పెద్ద మౌలాలి,యరమల ప్రభాకర్ రెడ్డి ,నేతలు బొల్లా మురళి,దాసరి యర్రా ఓబయ్య,బత్తిన కొండమ్మ,వెంకటరత్నం,కుందూరు కొండయ్య,ఆవులయ్య,జక్కం శ్రీని వాసులు రెడ్డి,రమేష్ ,తిరుపతిరెడ్డి,నాగరాజు,యర్రగూటి చిన్న మాలకొండయ్య, అంబటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులను ప్రజలు విశ్వసించడంలేదు



**కలిగిరి, శప్టెంబర్22, ప్రభాతవార్త;** మాజీ ముఖ్యమంత్రిని అక్రమ అరెస్ట్‌చేసి జైల్లో పెట్టడం ప్రజలెవ్వరూ విశ్వసించడంలేదని తెలుగుదేశం నాయకులు విమర్శించారు. చంద్రబాబుయుడును స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో వైసిపి ప్రభుత్వం అక్రమంగా అరెస్టుచేసిందని గత పదిరోజులనుండి ఉదయగిరి నియోజకవర్గంలోని కలిగిరి మండల కేంద్రముల్లో తెలుగుదేశం నాయకులు రిలే నిరాహార ధీక్షలు చేస్తున్నారు.టిడిపి ఉదయగిరి ఇన్చార్జీ బొల్లినేని వెంకట రామారావు ఆదేశలమేరకు ప్రతిరోజూ తెలుగుదేశం పార్టీనాయకులు, దాని అను బంద సంస్తలు రిలే నిరాహారధీఓల్లో పాల్గొంటున్నారు. ఈక్రమంలో శుక్రవారం రైతుసేవా విభాగం జలదంకి మండల టిడిపి నాయకులు ఆద్వర్యంలో రిలే నిరాహార ధీక్షలు జరిగాయి.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొల్లినేని వెంకట రామారావు, ఒంటేరు జైచంద్రారెడ్డి, బిజ్జం వెంకట క్రిష్ణారెడ్డి,యస్‌సిసెల్ అద్యక్షులు బొగ్గవరపు వేణు, తదితరులు పాల్గొన్నారు.

## శేఖర్‌రెడ్డి గెలుపు వెనుక వైయస్ జగన్, రాజమోహన్‌రెడ్డిలే కారణం



**కలిగిరి, శప్టెంబర్22, ప్రభాతవార్త;** ఉదయగిరి శాసన సబ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రడ్డి నాలుగుధపాలు యంఎల్‌ఏగా గెలుపుకు శేఖర్‌రెడ్డి బలమో, బలగమో కాదని ఆగెలుపు వెనుక రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి, నెల్లూరు పెద్దాయన మేకపాటి రాజమోహర్‌రెడ్డి అండదండలే కారణమని కలిగిరి మండల వైసిపి నాయకులు తెలిపారు.శుక్రవారం మండల కేంద్రమైన కలిగిరిలోని జడ్పీటీసి పాలూరి మాల్యాద్రిరెడ్డి నివాసంలో వైసిపి నాయకులు విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా పార్టీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి మాట్లాడుతూ తాను నాలుగు ధపాలుగా ఉదయగిరికి యంఎల్‌ఏను అని మేకపాటి చంద్ర శేఖర్‌రెడ్డి చెప్పుకుంటున్నారని ఆయన గెలుపుకు వైసిపి పెద్దల ఆదరణ అని మరువద్దన్నారు.గతంలో రెండు ధపాలుగెలుపుకు కారణం మీసోదరులు మేకపాటి రాజమోహన్‌రెడ్డి అని, మరో రెండుసార్లు గెలుపుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. జగన్‌నుచూసి ఓట్లు వేశారని శేఖర్‌రెడ్డి చూసి ఓట్లు వేయలేదని మరువవద్దన్నారు.తెలుగుదేశం అదినేతను అక్రమంగా అరెస్ట్ చేసినట్లు యంఎల్ఏ పదేపదే అంటున్నారని ప్రజాధనం దోచుకుననవారిని అరెస్ట్‌చేసి జైల్లో పెట్టక ఎక్కడ పెట్టాలో శేఖర్‌రెడ్డి తెలపాలన్నారు.గతంలో మీరే చంద్రబాబునాయుడును 420, దొంగఅన్నమాటలు ఉదయగిరి ప్రజలు ఇంకా మరువలేదన్నారు.ఇక ఉదయగిరి మాజీ శాసన సబ్యులు గత నాలుగురోజులక్రితం ప్రెస్ మీట్‌పెట్టి వైసిపి నాయకుల్ని దుర్భాషలాడడం బొల్లినేనికి తగదన్నారు.ఉదయగిరి టికెట్ కావాలంటే చంద్రబాబును అడగాలేకానీ ఈవిదంగా దుర్భాషలాడడం ఆయన ను మంచి పద్దతికాదన్నారు. జడ్పీటీసి పా లూరి మాల్యాద్రిరెడ్డి, సొసైటీ అద్యక్షులు బొర్ర మస్తాన్‌రెడ్డి,కోడూరు క్రిష్ణారెడ్డి,తిరిపాలు తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జనానికి బయలు దేరిన గణనాదులు



**కలిగిరి, శప్టెంబర్22, ప్రభాతవార్త;** 5రోజులపాటు బఖ్తులనుండి విసేష పూజలందుకున్న గణనాదులు శుక్రవారం నిమర్జనానికి బయలు దేరారు. వినాయక చవితి పర్వదినాన్ని పుర్కరించుకొని యువత కలిగిరి మండలంలో బారీ స్తాయి విగ్రహాలను ఏర్పాటు చేశారు.మండపాలవద్ద భారీశెట్టింగులు, అన్నదానాలు, సాం స్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.5వరోజు ప్రత్యేక పూజలు అనంతరం గ్రామ ఊరేగింపులో డిజెలసౌండ్, రంగులతో కలిగిరి రంగుల మయమైంది. ఊరేగింపు అనంతరం సముద్రంలో నిమర్జనానాకా వినాయక విగ్రహాలు బయలు దేరాయి.

## ఎస్‌జిఎఫ్ క్రీడలకు190 మంది ఎంపిక

**బుచ్చి సెప్టెంబర్ 22 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం డిఎల్ఎన్ఆర్ ప్రభుత్వ పాఠశాల క్రీడా ప్రాంగణంలో కోవూరు నియోజకవర్గం స్ధాయి ఎస్‌జిఎఫ్ క్రీడల్లో భాగంగా అండర్ 14/17 బాలబాలికల విభాగంలో కోకో,వాలిబాల్,బాల్ బ్యాడ్మింటన్, బ్యాడింటన్ మరియు కబడీ ఎంపికలు పూర్తి అయ్యాయి. ఈ ఎంపికలో సుమారు 400 మంది క్రీడాకారులు పాల్గొన్నారు 190 ఎంపికైయ్యారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంఇఒ ఎం .దిలీప్‌కుమార్, డిఎల ఎన్ఆర్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు,కోవూరు నియోజకవర్గం ఎస్‌జిఎఫ్ ఇన్‌చార్జి ఎం మధుసూదన్‌రావు, భీమతాటి వెంకటరమణయ్య,వాసు,సుబ్బారావు,సిరాజ్, వెంకటేశ్వర్లు,శ్రీదర్‌రెడ్డి, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా ప్రధానమంత్రి జన్మదిన వేడుకలు



**కలువాయి, సెప్టెంబరు 22,ప్రభాతవార్త** కలువాయి మండలంలోని బాలాజీరావుపేట, కలువాయితో పాటు పలు గ్రామాల్లో శుక్రవారం దేశప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను వెంకటగిరి నియోజకవర్గం సమన్వయకర్త ఎస్ఎస్ఆర్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలువాయిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు రోగులకు హాస్పిటల్ సిబ్బందికి, వైద్యులకు పండ్లు, పలు రకాల పలహారాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎస్ఆర్ నాయుడు మాట్లాడుతూ దేశానికి ప్రధానమంత్రి హోదాలో గర్వకారణంగా నిలిచిన నరేంద్రమోదీ బీజేపీని ఆయన నేతృత్వంలో మళ్లీ దేశ ప్రధానిగా కొనసాగేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీజేపీని ఆదరించాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు జి.మల్లిఖార్జుననాయుడు, జీఎస్ చంద్రమోహన్‌చౌదరి, బీజేపీ సీనియర్ నాయకులు బ్రహ్మారెడ్డి, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా- మాకిరెడ్డి



**కలువాయి, సెప్టెంబరు 22,ప్రభాతవార్త** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సారధ్యంలో రాష్ట్ర ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని, అదే విధంగా వెంకటగిరి సమన్వయకర్తగా నేదురమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అభీష్టం మేరకు కలువాయి మండలం వైసీపీ కన్వీనర్‌గా మాకిరెడ్డి వెంకటకృష్ణారెడ్డిని రెండో సారి ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జడ్పీటీసీ బులగాకుల అనిల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు కృష్ణారెడ్డిని ఘనంగా సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు చల్లా సుబ్బరామిరెడ్డి, ఎంపీపీ ఆర్.లక్ష్మీదేవి, వైస్ ఎంపీపీ పంగా పెంచలనరసారెడ్డి, ఎంపీటీసీలు, గ్రామ సర్పంచ్‌లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజగోపాల్ రెడ్డి ని విమర్శించడం తగదు



**వరికుంటపాడు,సెప్టెంబర్ 22,ప్రభాతవార్త :** రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకొని,ప్రజల మనిషి గా పేరు తెచ్చుకొన్న మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్ రెడ్డి నీ విమర్శించడం నీకు తగదయ్య అంటూ ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి వరికుంటపాడు వైకాపా మండల కన్వీనర్ అంద్రా బాల గురవారెడ్డి అన్నారు.శుక్రవారం స్థానిక కన్వీనర్ నివాసంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ప్రస్తుత ఉదయగిరి శా సన సభ్యుడు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి తీరుపై విరుచుకుపడ్డారు.ఈ సందర్భంగా మండల కన్వీనర్ అంద్రా బాలగురవారెడ్డి మాట్లాడుతూ రెండు రోజుల క్రితం మీడియా ఎదో ఆవేశంతో మాట్లాడరన్నారు.ఉదయగిరి నియోజకవర్గంలో నాలుగు తూర్లు ఎమ్మెల్యే గా గెలిచారంటే వైఎస్ రాజశేఖర్ రెడ్డి,జగన్ మోహన్ రెడ్డి టికెట్ ఇవ్వడం వలనే ప్రజలు పట్టం కట్టారన్నారు.అలాగే రాజమోహన్‌రెడ్డి అండగా ఉండడంతో నే ఉదయగిరిలో శేఖర్ రెడ్డి గెలిచారన్నారు.ఉదయగిరి నియోజకవర్గం లో రాజమోహన్‌రెడ్డి విద్యకు పెద్ద పీట వేసి,అందరి మనిషిగా పేరు తెచ్చుకున్నారన్నారు.అలాంటి వ్యక్తి పై నీ స్వలాభం కోసం విమర్శించడం తగద య్య అని ఎద్దేవా చేశారు.మా ముఖ్యమంత్రి నీ గానీ,రాజమోహన్‌రెడ్డి నీ గానీ విమర్శిస్తే వైకాపా కార్యకర్తలు చూస్తు ఊరుకోరనీ తగిన విధంగా బుద్ధి చెప్తారనీ హెచ్చరించారు.ఈ కార్యక్రమములో వైస్ ఎంపీపీ దేవన బోయిన మధు, మాజీ సొసైటి అధ్యక్షులు కామేపల్లి వెంకటరత్నం,మాజీ జెడ్పిటీసీ సభ్యుడు బోగినేని శ్రీనివాసులు,మాజీ మండల కన్వీనర్ గంగవరపు పుల్లయ్య నాయుడు,నేతలు బత్తిన రాజేంద్ర,తిరుపతయ్య,నాగేశ్వరరావు,పిడుగు బాలచంద్ర తదతరులు పాల్గొన్నారు.

## బీసీ మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి



**నెల్లూరుటౌన్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు 50 శాతం రిజర్వేషన్ తప్పనిసరిగా కల్పించాలని సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ఉల్లిపాయల శంకరయ్య డిమాండ్ చేశారు. నెల్లూరు నగరంలోని బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదించి చట్టం చేయడం స్వాగతిస్తున్నామన్నారు. అదే విధంగా బిల్లులో బీసీ మహిళలకు రిజర్వేషన్ కల్పించి ఉంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు. 75 సంవత్సరాల పాటు స్వాతంత్ర్య భారతంలో బీసీ కులాలను ఓటు బ్యాంకుగానే వాడుకున్న రాజకీయ పార్టీలు ఇప్పటికైనా బీసీలకు చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారతీయ జనతా పార్టీ బీసీలకు చట్ట సభలలో రిజర్వేషన్ కల్పిస్తే తప్పనిసరిగా 3వ సారి కూడా పూర్తి స్థాయిలో అధికారంలోకి వస్తుందన్నారు. ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలను తీసుకున్న ప్రభుత్వం బీసీలకు కూడా న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దయాకర్ యాదవ్, ఎ.మురళి, బి.వెంకటేశ్వర్లు, షేక్ సందానీబాషా, కె.సునీల్‌కుమార్, పి.విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానాన్ని ప్రారంభించిన గిరిధర్‌రెడ్డి



**నెల్లూరు సెప్టెంబర్ 22, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 29వ డివిజను పడారుపల్లిలో వినాయకచవితి పండుగ సందర్భంగా వినాయక విగ్రహాన్ని శుక్రవారం తెలుగుదేశం పార్టీ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి దర్శించుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు చేశాడు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించాడు. ఈ కార్యక్రమంలో నాయకులు కనపర్తి గంగాధర్, మేకల మధు, కాకుటూరి మస్తానయ్య, సుధాకర్, ఎన్ శ్రీనివాసులు, బాబుజి, మల్లికార్జున్, పులి మహేష్, మధు, వెంకటరమణయ్య, పి రవి, రాఘవయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు విడుదల అవుతాడు



**నెల్లూరు సెప్టెంబర్ 22, ప్రభాతవార్త-టౌన్** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునా యుడు అల్లా దయతో జైలు నుంచి త్వరగా విడుదల అవుతాడని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమో హన్‌రెడ్డి, పొంగూరు నారాయణలు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. శుక్రవారం నగరంలోని బట్వాడిపాళెంలో ఉన్న జామియా నూరుల్ ఉదా మదర్‌సాలో చంద్రమోహన్‌రెడ్డి, నారాయణ, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలు ముస్లిం మతపెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు క్షేమంగా బయటకు రావాలని దువా చేశారు. చంద్రబాబుని ఏమి చేయలేక జగన్ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో మౌలానా ఇలియాజ్, జహీర్, బషీర్, కాలేషా, సాఫర్‌మొహిద్దీన్, నౌషాద్, ఉస్మాన్, ఖాదర్‌బాషా, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌ఐవి రహిత సమాజం కోసం క్విజ్ పోటీలు



**నెల్లూరు సెప్టెంబర్ 22, ప్రభాతవార్త-వైద్యం** జిల్లాలో హెచ్‌ఐవి రహిత సమాజం కోసం ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు యువతలో హెచ్‌ఐవి నియంత్రణ, సుఖవ్యాధులకు సంబంధించిన సమాచారాన్ని అందించాలనే ఉద్ధేశ్యంతో జిల్లా విద్యాశాఖ సహకారంతో శుక్రవారం దర్గామిట్టలోని జడ్పీ బాలుర పాఠశాలలో క్విజ్ కాంపిటేషన్‌ను నిర్వహించారు. క్విజ్ పోటీల్లో విజేతలను రాష్ట్రస్థాయి పోటీకి నామినేటెడ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి (లెప్రసి, ఎయిడ్స్, టిబీ), డాక్టర్ ఖాదర్‌వలి, జిల్లా ఎపిడెమోలజిస్ట్ డాక్టర్ ప్రమోద్, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం సిబ్బంది శివ, సురేంద్ర, విద్యాశాఖ డిప్యూటీ డిఈఓ, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు రాపూరులో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**రాపూరు, సెప్టంబరు22ప్రభాతవార్త** విద్యుత్ సబ్ స్టేషన్‌లు మెయింట్‌నెన్స్ దృష్టా శనివారం ఉదయం 8 గంటల నుండి మద్యాహ్నం 2 గంటల వరకు రాపూరు సబ్ స్టేషన్ పరిధిలో, శానాయపాళెం సబ్ స్టేషన్ పరిధిలో, వేపినాపి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్‌సరఫరా నిలిపి వేస్తున్నట్లు గూడూరు విద్యుత్ డిఇఇ రవికుమార్,రాపూరు ఎఇ కార్తీక్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మూడూ సబ్ స్టేషన్‌లో మెయిన్‌టెన్స్ పనుల దృష్టా కరంటు సరఫరాలు 6 గంటల పాటు నిలిపివేస్తున్నట్లు మండలంలోని విద్యుత్ ఖాతాదారులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

## శ్రీవెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో సిపిఆర్ పై అవగాహన

**కొడవలూరు సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:** ప్రపంచ ఆరోగ్య దినోత్సవము పురస్కరించుకొని శ్రీవెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ యూనిట్, మెడికవర్ సూపర్ స్పెషాలిటీ హాస్పెటల్ వైద్య సిబ్బంది సహకారంతో విద్యా సంస్థలలో పనిచేస్తున్న అధ్యాపక, అధ్యాపకేతర మరియు ఇతర సహాయ సిబ్బందికి ఉచిత బిపి, షుగర్ మరియు అవసరంమైన వారికి ఇసిజి పరిక్షలు జరిగింది ఒక ప్రకటనలో ప్రిన్సిపల్ డాక్టర్ వి. అనిల్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అత్యవసర చీఫ్ కన్సల్టెంట్ డాక్టర్ కృష్ణ చైతన్య జిన్నూరి మాట్లాడుతూ అత్యవసరంగా ఏదైనా హృదయ సమస్య ఎదురైనప్పుడు సిపిఆర్ పరిక్ష ద్వారా పేసెంట్‌ని ఎలా రక్షించాలో, ఏవిధంగా చర్యలు చేపట్టాలో విపులంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్వీ గ్రూప్ విద్యాసంస్థ చైర్మన్ డాక్టర్ పి. గుణశేఖర్ సంస్థ తరఫన వైద్య బృందానిక దన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పెటల్ జనరల్ ఫిజిషియన్ డాక్టర్ చంద్రశేఖర్, కళాశాల ప్రిన్సిపల్స్ డాక్టర్ ఎ. హజరతయ్య, డాక్టర్ సి. మధుసూదన్‌రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి. రవికుమార్ మరియు మెడికవర్ హాస్పెటల్ మార్కెటింగ్ అసోసియేట్స్ ఎస్. సురేష్‌కుమార్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు ఎన్ఎస్ఎస్ యునిట్ వాలంటీర్లు పాల్గొన్నారు

## కావలి తహశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఆర్డీవో

**కావలి, సెప్టెంబరు 22 ప్రభాతవార్త** కావలి తహశీల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం కావలి ఆర్డీవో శీనానాయక్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పలు రికార్డులను పరిశీలించారు. అర్జీదారుల సమస్యలు జాప్యం లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు. తహశీల్దార్ ఛాంబర్లో కూర్చొని సిబ్బంది నుంచి సమాచారాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కె.మాధవరెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నేతలు




**నెల్లూరు అర్బన్, సెప్టెంబరు 22,ప్రభాతవార్త** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును తక్షణమే పార్లమెంట్లో పెట్టాలని డిమాండ్ చేస్తూ నేడు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ గోసాల సుధాకర్ మాదిగ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడి చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జిల్లా ఇన్‌ఛార్జి సూరిపాక వాసుదేవరావు మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టకపోతే బీజేపీ రాజకీయంగా తగిన మూల్యం చెల్లించుకుంటుందని మాదిగలు నిరంతరం మోసపోయే దానికి సిద్ధంగా లేరని బీజేపీ పతనం మొదలైందని వారు హెచ్చరించారు. ఎంఎస్పీ జిల్లా కన్వీనర్ పందిటి అంబేద్కర్ మాదిగ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న మహిళా బిల్లును పార్లమెంటులో పెట్టినప్పుడు యావత్ మాదిగ జాతి కోరుకుంటున్న ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్లో ఎందుకు పెట్టరో సమాధానం చెప్పాలని లేదంటే ఎమ్మార్పీఎస్ ఉద్యమ ఆకాంక్షని ఉధృతమైన నిరసనలతో మాదిగల సత్తా చాటుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా కోకన్వీనర్ కొల్లగట్ల రమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ సూరిపాక ఉదయ్ కృష్ణ మాదిగ, ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు గోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వీనర్ తాటిపర్తి లక్ష్మయ్య మాదిగ, ఎంఎస్పీ మహిళా ఇన్‌ఛార్జి గేరా జానకి మాల, ఎంఎస్పీ నాయకులు ఏ.ఏసు మాదిగ, ఎంఎంఎస్ మహిళ నాయకులు గంగపట్ల లక్ష్మమ్మ, మంద సుజాత, వి.రమణమ్మ, జి.కుమారి, వై.జయరాజు, కే.శివయ్య, ఎస్.హజరత్, డి.రవి, సీహెచ్ అంకయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు డి.భార్గవ్, బి.మనోహర్, టి.పెంచలయ్య, శ్రీను, కే.సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోండి

**వరికుంటపాడు, సెప్టెంబర్ 22,ప్రభాతవార్త :** వైఎస్సార్ రైతు భరోసా కు నూతనంగా దరఖాస్తు చేసుకునే వారు రైతు భరోసా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలనీ మండల వ్యవసాయాధికారి వి.రవికుమార్ తెలిపారు.ప్రభుత్వం ఈ పథకం ద్వారా ప్రతి సంవత్సరం 7500 రూపాయలను పెట్టుబడి సాయంగా అందిస్తుందనీ,కాబట్టి నూతనంగా దరఖాస్తు చేసుకునే వారు రైతు భరోసా కేంద్రాల్లో వివిఎ లను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలన్నారు.నూతనంగా ఆన్‌లైన్ భూమి వివరాలు నమోదు అయిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ వ్యవసాయాధికారి రవికుమార్ తెలిపారు.

## చిన్నారులకు వైద్య పరిక్షలు

**వరికుంటపాడు, సెప్టెంబర్ 22,ప్రభాతవార్త :** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు చిన్నారులకు వైద్యాధికారి డాక్టర్ అన్వేష్ వైద్య పరిక్షలు నిర్వహించారు.బరువు,ఎత్తు తక్కువగా ఉన్న 11 మంది పిల్లలకు పరిక్షలు నిర్వహించి,ఉచితంగా మందులు పంపిణీ చేశారు.తల్లి దండ్రులకు పోషక ఆహార విలువలు గురించి వివరించారు.ఈ కార్యక్రమములో వైద్యాధికారిణి డాక్టర్ కరిష్మా ,పిహెచ్ఎన్ సుశీలమ్మ,సూపర్ వైజర్ వెంకటయ్య,హెల్త్ అసిస్టెంట్ యనమల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యధిక ధర పలికిన గణేశుని లడ్డు



**ఉలవపాడు, సెప్టెంబర్22,ప్రభాతవార్త** మండలం లోని చాకిచర్ల పంచాయతీ శ్రీనగర్ కాలనీలోని గణే షుని లడ్డు అత్యధికంగా 2,50,000/- పలి కింది.ఈ లడ్డును జువ్విగుంట వల్లూరు బాబు తండ్రి యలమంద అత్యధిక ధరకు దక్కించుకు న్నా డు.గత 10సంవత్సరాలుగా శ్రీశ్రీనగర్ గణేషుని లడ్డును ఇతనే దక్కించుకోవడం విశేషం.అత్యధిక ధరకు లడ్డును దక్కించు కున్న వల్లూరు బాబును కమిటీ శాలువాతో సత్కరిం చారు.అదేవిధంగా శ్రీశ్రీనగర్ ప్రజలు అతనని అభినందించారు.

## కొండాపురంలో కొనసాగుతున్న వినాయక ఉత్సవాలు



**కొండాపురం, సెప్టెంబరు 22 ప్రభాతవార్త** కొండాపురం మండలంలోని గ్రామాల లో వినాయక చవితిని పురస్కరించుకొని వినాయక ఉత్సవాలు కొనసాగుతు న్నాయి. ఉత్సవాలలో భాగంగా ఐదో రోజు మండల కేంద్రమైన కొండాపురం ఎస్సీ కాలనీలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమం జరిగింది. భక్తులకు నేలపాటి బ్రదర్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. లడ్డూ వేలం పాట నిర్వహించగా నేలపాటి బ్రదర్స్ 65 వేల రూపాయలకు పాడి స్వామి వారి లడ్డూను సొంతం చేసుకున్నారు. అనంతరం వినాయక విగ్రహ నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు.

## నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన



**ఉలవపాడు, సెప్టెంబర్22,ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా ఉలవపాడు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెదపట్టపు పాలెంలో జేపిఎస్,సిపిఎస్ విధానాలకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమం నిర్వహించారు.భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని,జీపిస్ విధానాన్ని రాష్ట్రంలో చట్టం చేయడం ఉద్యోగం చేసే ప్రతి ఒక్కరినీ అవమానించినట్టేనని వెంటనే ఓపిఎస్‌ని అమలు చేయాలని ఉపాధ్యాయులు కోరారు.

## మరోసారి శంకరయ్య గౌడ్‌కు అధ్యక్ష బాధ్యతలు



**తోటపల్లిగూడూరు, సెప్టెంబరు 22,ప్రభాతవార్త** మండల ఎంపిపీ కార్యాలయంలో శుక్రవారం వైకాపా మండల అధ్యక్షులు ఉప్పల శంకరయ్య గౌడ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు రెండోసారి మండల వైసీపీ అధ్యక్ష బాధ్యతలు కేటాయించడం పట్ల రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి మరిమరి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ పదవి రెండోసారి కేటాయించడం ద్వారా బాధ్యత మరింత పెరిగిందని వారు తెలిపారు. ఈ పదవి లభించడంలో సంపూర్ణ సహకారాలు అందించిన వరకవిపూడి రాష్ట్ర వైకాపా నేత మాజీ విజయ డైరీ ఛైర్మన్ చిల్లకూరు సుధీర్‌రెడ్డికి, అదే విధంగా మండలంలోని వైకాపా నేతలకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో తిరిగి వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు సర్వేపల్లి నియోజకవర్గం నుంచి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మూడో దఫా విజయం సాధించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలియజేశారు. ఈ సమావేశంలో ఎంపిపీ ఉప్పల స్వర్ణలత, జడ్పీటీసీ యంబేటి శేషమ్మ, ఎంపిటీసీలు బల్లి చంద్రశేఖర్, ఇనకళ్ళ సరస్వతి పాల్గొన్నారు. అనంతరం మండల వైకాపా శ్రేణులు ఆయనను ఘనంగా సన్మానించారు.

## 25వేలు ధరపలికిన పోలీస్‌క్వార్టర్స్ వినాయక లడ్డు



**ఆత్మకూరు, సెప్టెంబర్22,ప్రభాతవార్త:** ఆత్మకూరు పట్టణంలోని పోలీస్‌క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన గణనాథుని విగ్రహానికి నేడు నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. నిమజ్జనానికి ముందు నిర్వహించిన లడ్డు వేలంపాటలో పోటా పోటీగా వేలం జరిగి ఏఎస్‌పేట పోలీస్‌స్టేషన్‌కు చెందిన చీపినాపి వెంకట్రావ్-వెంకటేశ్వరమ్మ దంపతులు వేలంపాటలో పాల్గొని 25వేలకు పాడి లడ్డూను సొంతం చేసుకున్నారు. గణనాథుని నిమజ్జనం సందర్భంగా మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని సాయంత్రం ఉట్టికోట్టేకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో కాలనీ మహిళలు , చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో పోలీస్ ఉన్నతాధికారులు, సిబ్బంది హాజరయా ్యరు.

## మహిళాసంక్షేమానికి కృషి



**వలేటివారిపాలెం సెప్టెంబరు 22,ప్రభాతవార్త** ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కందుకూరు ప్రాజక్టు సీడీపీవో శర్మిష్ఠ అన్నారు.పథకాలను చిత్తశుద్దితో అమలు చేయాలని ఆమె సిబ్బందికి సూచించారు.శుక్రవారం మండలంలోని చుండి అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహార మహోత్సవకార్యక్రమం నిర్వహించా రు.స్థానికసూపర్ వైజర్ కె. సునీత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం మాతాశిశుసంరక్షణకు రకరకాల సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేస్తుందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఇందులో బాగంగానే ఈ నెల 30వ తేదీవరకు పోషకాహార ఉత్సవ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.ప్రధానంగా చిన్నారులుకు విద్యవైద్య సౌకర్యాలుతోపాటు అన్నప్రాసన, సీమంతాలు,అక్షరాభ్యాసం,గర్భిణీల నమోదుతోపాటు వైద్యపరీక్షలు నిర్వహణ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆమె వివరించారు. చిరుధాన్యాలు, ఆకుకూరలు వంటి ఆహార పదార్థాలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సునీత,లలితలతోపాటు సిబ్బంది గోనుగుంట జ్యోతి, నల్లబోతుల అరుణ, ఇరపని రాజ్యలక్ష్మి,చుండి పార్వతి,కూడలి కోటేశ్వరి,ప్రగడ సుమలతలతోపాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## చంద్రబాబు కోసం మాలకొండలో ప్రత్యేక పూజలు

**వలేటివారిపాలెం సెప్టెంబరు 22,ప్రభాతవార్త** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును అక్రమనిర్బంధాన్ని నిరసిస్తూ తెదేపా ఆధ్వర్యంలో శనివారం కందుకూరు నుంచి మాలకొండ దేవస్థానం వరకు ప్రత్యేక వాహనాల్లో యాత్ర నిర్వహించనున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మినరసింహం తెలిపారు. కందుకూరు ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమం మధ్యాహ్నం 2.30గంటల నుంచి కందుకూరు పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు.చంద్రబాబును తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని కోరుతూ శ్రీ మా ల్యాద్రిలక్ష్మినరసింహాస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు.మెట్ల మార్గంలో కాలినడకన స్వామివారిని సందర్శిస్తామన్నారు.కావున పార్టీలో వివిధ కేడర్లలోనున్న తేదేపా శ్రేణులంతా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని లక్ష్మినంసింహం కోరారు.ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దురా మ్రగపు చర్యలును తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన వివరించారు. ఆయన కక్షసాధింపు చర్యలను ప్రజలు గమనిస్తున్నారని, త్వరలో వైసీపీకి తగిన శాస్తి జరుగుతుందని ఆయన అన్నారు.

## చౌకబారు విమర్శలు మానుకో శేఖర్‌రెడ్డి



**దుత్తలూరు(వరికుంటపాడు),సెప్టెంబర్ 22,ప్రభాతవార్త :** పార్టీ కి,కుటుంబానీ కి వెన్ను పోటు పొడించింది నువ్వేనని,ఇప్పటికైన చౌకబారు విమర్శలు మానుకో అంటూ ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి నీ పద్దతి మార్చుకో అంటూ దుత్తలూరు మండల కన్వీనర్ దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి హితవు పలికారు.స్థానిక క్యాంపు కార్యాలయం లో శుక్రవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి తీరు పై వైకాపా నేతలు గుప్పించారు.ఈ సందర్భంగా మండల పార్టీ కన్వీనర్ దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో మేకపాటి కుటుంబానికి ప్రత్యేక స్థానం ఉందనీ,కానీ మీ దయ వల్లే అటు కుటుంబానికీ ,పార్టీ కి చెడ్డ పేరు తెచ్చావన్నారు.నిన్నటి వరకు చంద్రబాబు నాయుడు ను నానా రకాలుగా విమర్శలు చేసిన మీరు,నేడు మీకు డబ్బులు ఇచ్చేటప్పటికి మంచి వ్యక్తి గా కనబడుతున్నారా అంటూ ఎద్దేవా చేశారు.రాజకీయాల్లో విలువలు పాటించాలనీ,విశ్వసనీయత ఉండాలనీ ,కానీ మీరు డబ్బుకు అమ్ముడుపోయి,క్రాస్ ఓటింగ్ కు పాల్పడిన వ్యక్తి వి నువ్వా మా నాయకుడిని విమర్శించే అర్హత లేదన్నా రు.రానున్న రోజుల్లో ఉదయగిరి ప్రజలు బుద్ధి చేప్తారన్నారు.ఈ కార్యక్రమములో సోసైటి అధ్యక్షులు తుమ్మల వెంగయ్య,సర్పంచ్ పెద్ద వెంగయ్య,ఎంపిటీసీ సభ్యులు వెంకటేశ్వర్లు,శ్రీహరినాయుడు,నేతలు తిరుపాలు నాయుడు,రామ్‌రెడ్డి ,విజయరెడ్డి,అన్నపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, బాలాజీ,మధు సూధ న్‌రెడ్డి,వెంగలరెడ్డి,నాగార్జునరెడ్డి,వెంగల్‌రెడ్డి,లక్ష్మీరెడ్డి,రాముడు,వెంకటేశ్వర్లురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దిరెడ్డిని కలిసిన కర్నాటి



**వింజమూరు,సెప్టెంబర్22,ప్రభాతవార్త:** రాష్ట్ర గనులు, అటవీ, విద్యుత్, పర్యావరణ శాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని శుక్రవారం వింజమూరు వాసి, ఆంధ్రప్రదేశ్ రైతు సాధికార సంస్థ కోఆర్డినేటర్ కర్నాటి ప్రభాకర్‌రెడ్డి కలిశారు. వింజమూరు నైరుతి దిక్కున కొండపై వెలసియున్న వింజేటమ్మ ఆలయానికి ఎకో టూరిజం పార్క్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వడం లో కీలకపాత్ర వహించిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అభినందనీయులని కర్నాటి కొనియాడారు. వింజమూరులోని ఆలయ అభివృద్ధికిసంపూర్ణ సహకారం అందించినందుకు ఈప్రాంత వింజేటమ్మ భక్తులు రుణపడి ఉంటారన్నారు. ఈప్రాజెక్ట్ ప్రతి అభివృద్ధిలో భవిష్యత్తులో మంత్రి కీలకపాత్ర పోషించాలని, సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ ప్రాజెక్ట్‌తో వింజమూరు ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రకృతిని దైవంగా భావించిన పక్షంలో పచ్చని ప్రపంచం అక్షరాల సాధ్యమవుతుందని కర్నాటి ప్రభాకర్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఆమ్ ఆద్మి పార్టీ మండల సమావేశం

**వింజమూరు,సెప్టెంబర్22,ప్రభాతవార్త:** వింజమూరు ఆర్అండ్‌బి అతిథిగృహంలో శుక్రవారం ఆమ్ ఆద్మి పార్టీ మండల సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ , ప్రముఖ న్యాయవాది కె.సుధాకర్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమ్ ఆద్మి పార్టీ ప్రజల ప్రయోజనాలకు ఉద్యమిస్తుందని, ప్రభుత్వ ఉపాధి ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రయత్నిస్తుందన్నారు. ప్రజలకు చట్టపరమైన సమస్యలుంటే వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తుందన్నారు. అనంతరం మండల నూతన కమిటీని ఎంపిక చేశారు. మండల అధ్యక్షుడిగా గాలి శ్రీనివాసులు, నియోజకవర్గ ఉద్యోగ సంఘ గౌరవ అధ్యక్షునిగా బూదాల ప్రేమదాస్, సంయుక్త కార్యదర్శి కుండా వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా గజ్జల జయ, కందుల కొండయ్యలను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈకార్యక్రమంలో ఖాజావలి, జి.శ్రీనివాసులు, జి.శేషయ్య, కె.జయ, కె.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ ఆరోగ్యసురక్ష



**అనంతసాగరం, సెప్టెంబర్22,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలందరి ఆరోగ్య రక్షణ లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష అనే విప్లవాత్మకమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని మండల సచి వాలయాల కోఆర్డినేటర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సోమశిల, పికెపాడు, ఉప్పలపాడు గ్రామ సచివాలయాల్లో సచివాలయాల కన్వీనర్లు, మండల లేబర్ ఆఫీసర్ మధుతో కలసి ఆయన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై వాలంటీర్లకు అవగాహన కల్పించారు. సోమశిల సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అంకిరెడ్డి మాట్లడుతూ ప్రజల ఆరోగ్య సమస్యలకు స్థానికంగా స్పెషలిస్ట్ డాక్టర్ల ద్వారా చికిత్స అందించడమే జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమ ధ్యేయమన్నారు. వాలంటీర్లు ఇంటింటికి వెళ్ళి అవగాహన కల్పించి ఆరోగ్య శ్రీ కరపత్రాలను పంపి చేసి సేవలను వివరించాలన్నారు. అక్టోబర్ 13న నిర్వహించే వైద్య శిబిరంలో వైద్యులచే పరిక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎవరైనా రోగులకు అవసరమైతే ప్రభుత్వ వైద్యశాల , ఆరోగ్య శ్రీ నెట్‌వర్క ఆసుపత్రులకు రిఫర్‌చేసి వైద్య చికిత్స లు అందిస్తారన్నారు. అనంతరం ఎంఎల్ఒ మధు వాలంటీర్లకు అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పుల్లయ్య, సోమశిల సచివాలయ కన్వీనర్లు బట్రెడ్డి పోలిరెడ్డి, ముక్కు మస్తాన్‌గౌడ్, వైసిపి నాయకులు గుండుబోయిన కృష్ణయ్య, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## నేడు మంత్రి కాకాణి పొదలకూరుకు రాక

**పొదలకూరు సెప్టెంబర్ 22 ప్రభాతవార్త** పట్టణంలో మనబోలు రోడ్డు మార్గంలో ఉన్న ఈద్గాకు ప్రహరీగోడ నిర్మాణం కోసం రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి శనివారం పట్టణానికి రానున్నట్లువైసిపి అధికార వర్గం పేర్కుంది.ఈద్గా ప్రహరీగోడ నిర్మాణానికి 26 లక్షల రూపాయాలుకాకాణి మంజూరు చేయించారు.ఈనేద్యపంలో పొదలకూరు ముస్లీం నాయకులు మతపెద్దలుఉమ్మడిగా మంత్రి కాకాణిని ప్రారంబోత్సవానికి ఆహ్వానించారు.విజయవంతం చేయాలని జిల్లా వక్స్‌బోర్డు జాయింట్ సెక్రటరీ షేక్.ఖాదర్,1 వవార్డు మెంబర్ షేక్ అంజాద్,కో ఆప్షన్ సభ్యులు దస్తగిరి ఒక ప్రకటనలో పేర్కున్నారు.

## 11 లక్షల కరెన్సీనోట్లతో వినాయకుడికి అలంకరణ



**కోవూరు, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :** కోవూరులోని టీఎన్‌సీ కళా శాల సమీపంలో టీఎన్‌సీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద శుక్రవారం 11.50 లక్షల కొత్త కరెన్సీ నోట్లతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా స్వామివారికి సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ నోట్లు చూసేందుకు ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి దర్శిం చుకున్నారు.

## జిల్లా క్విజ్ పోటీల్లో వింజమూరు విద్యార్థుల ప్రతిభ



**వింజమూరు,సెప్టెంబర్22,ప్రభాతవార్త:** జిల్లాస్థాయిలో శుక్రవారం జరిగిన రెడ్‌రిబ్బన్‌క్విజ్ పోటీల్లో వింజమూరు బాలుర ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థిని ఉప్పు అభిలాష అత్యుత్తమ ప్రతి భను కనపరచి ప్రథమస్థానంలో నిలిచింది. నెల్లూరులోని దర్గామి ట్టలోని బాలికోన్నత పాఠశాలలో హెచ్ఐవి, ఎయిడ్స్, కౌమార దశల గురించి జిల్లా స్థాయి క్విజ్‌పోటీలు నిర్వహించారు. అభిలాష ఇప్పటికే ఈనెల 16న వింజమూరులో జరిగిన క్విజ్‌పోటీల్లో మం డల స్థాయిలో ప్రథమస్థానం కైవశం చేసుకుంది. జిల్లా స్థాయి క్విజ్ పోటీలకు ఎంపికయ్యారు. అందులో భాగంగా అభిలాష అత్యుత్తమ ప్రతిభను చాటి 5వేల రూపాయల నగదు బహుమతిని అందుకున్నారు. త్వరలో రాష్ట్ర స్థాయిలో జరగనున్న క్విజ్‌పోటీల్లో అభిలాష పాల్గొంటుందని బాలుర ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు మాలకొండయ్య, ఉపాధ్యాయులు తెలిపారు.పంచాయతీలోని కోకోవారిపాళెంకు చెందిన అభిలాష చదువులోకూడా రాణిస్తున్నారని ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

## అంగన్‌వాడీ సమస్యల్ని అసెంబ్లీలో చర్చించాలి



**కావలి, సెప్టెంబరు 22 ప్రభాతవార్త** అంగన్‌వాడీ సమస్యల్ని అసెంబ్లీలో చర్చించాలని అంగన్‌వాడీ యూనియన్(సిఐటియు) జిల్లా కార్యదర్శి ఎస్.కె.రెహనాబేగం డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా గురువారం కావలి ఆర్డీవో కార్యాలయ ఆవరణలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీవో శీనానాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రెహనాబేగం మాట్లాడుతూ గత 48 సంవత్సరాల నుండి గ్రామాల్లో, పట్టణాలలో పనిచేస్తున్న అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు గర్భవతులు, బాలింతలు, చిన్న పిల్లలకు సేవలు అందిస్తూ అతి తక్కువ గౌరవ వేతనంతో వెట్టి చాకిరి చేస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనికి తగిన వేతనాలు అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. రోజురోజుకు నిత్యావసర వస్తువుల ధరలు పెరుడుతున్నా అంగన్‌వాడీల వేతనాలు మాత్రం పెరగకపోవడం చాలా విచారకరమన్నారు. ఇప్పుడు వస్తున్న వేతనంతో వారు జీవనం సాగించడం చాలా కష్టమన్నారు. వీరికి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వర్కర్లను, హెల్పర్లను, మినీ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. రిటైర్‌మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచాలన్నారు. వీరి ఆఖరి నెల జీతంలో సగం జీతం పెన్షన్‌గా ఇవ్వాలన్నారు. మినీ వర్కర్లను వెంటనే మెయిన్ వర్కర్లుగా గుర్తించాలన్నారు. ఈ సమస్యలను అసెంబ్లీ సమావేశాలలో ముఖ్యమంత్రి చర్చించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ గౌరవాధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య, సిఐటియు కావలి పట్టణ కార్యదర్శి ఎర్రంశెట్టి కృష్ణమోహన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టి.మాల్యాద్రి, సిఐటియు నాయకులు పసుపులేటి తిరు పాలు, అంగన్‌వాడీ నాయకురాలు కె.విజయలత, సుభాషిణి, రఘురావమ్మ, శ్రీదేవి, జ్యోతిలక్ష్మి, రాధిక, సుకన్య, బిందు, శాంతికుమారి, పెంచలమ్మ, రజిత, అరుణ, సౌజన్య, మరియమ్మ, వజ్రమ్మ, తిరుపతమ్మలతో పాటు అధిక సంఖ్యలో అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

## నాపై ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి నిరాదారంగా మాట్లాడటం సంస్కారం కాదు



**కావలి రూరల్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త** నాపై కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి నిరాదారంగా మాట్లాడటం సరైన సంస్కారం కాదని పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ తెలిపారు. కావలి పట్టణంలోని పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పసుపులేటి సుధాకర్ మాట్లాడారు.నేను బిసి అని కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి నోటికి వచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరికలు చేశారు. బిసిల ఓట్లతో గెలిచిన నువ్వు బిసిలు ఉమ్ము వేస్తే కొట్టుకుపోతావని తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. ఎమ్మెల్యే నాపై నిరాదారమైన ఆరోపణలు చేయడం బాధాకరమన్నారు. మావి తోక పార్టీలు అయితే నిన్నగాక మొన్న వచ్చిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అవినీతి పార్టీనా అని ప్రశ్నించారు. తాను 30 ఎకరాల లేఅవుట్ వేసానని ఎమ్మెల్యే ఆరోపించారని నేను ఎక్కడ లేఅవుట్ వేశానో నిరూపించాలని సవాల్ విసిరారు. తన బంధువులకు చెందిన నాలుగు ఎకరాలలో అనుమతులతో ప్లాట్లు వేసుకున్నారని వాటికి అధికారికంగా గ్రావెల్ తోలుకున్నారన్నారు. తన కార్యాలయం గురించి మాట్లాడిన ఎమ్మెల్యే ముందు అసలు ఏమి జరిగిందో తెలుసుకోవాలన్నారు. గౌరవప్రదంగా తాత్కాలిక కార్యాలయాన్ని కట్టుకుంటామని చెప్పి కట్టుకున్నామన్నారు. ఈ కార్యాలయం అక్రమంగా కట్టామని నిరూపిస్తే ధ్వంసం చేయాలని సవాల్ చేశారు. బట్లదిన్నె రోడ్డుకు తరలించే గ్రావెల్‌ని తాను అడ్డుకోలేదని అక్రమ గ్రావెల్‌ని మాత్రమే అడ్డుకోవడం జరిగిందన్నారు. అతి సామాన్య కుటుంబం నుండి వచ్చి కష్టపడి ప్రజల కోసమే మాత్రమే రాజకీయాల్లోకి వచ్చానన్నారు. ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి లాగా అక్రమ గ్రావెల్, ఇసుక దందా చేయడానికి రాలేదన్నారు. కల్తీ మద్యం ప్రజల చేత తాగించి వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఎమ్మెల్యే రామిరెడి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడటం హాస్యాస్పదంగా వుందన్నారు. టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌ను ఖండించడం జరిగిందన్నారు. కావాలని కేసుల పేరుతో చంద్రబాబునాయుడుని వేధిస్తూ సియం జగన్మోహన్‌రెడ్డి సైకో ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు. రాజారెడ్డి రాజ్యాంగాన్ని సియం జగన్ నడపాలని చూస్తున్నారని విమర్శించారు. దానిని అణిచివేసి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కొనసాగిస్తామని తెలిపారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ రాష్ట్రంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగం కొనసాగించాలని పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం శాంతియుత ర్యాలీ నిర్వహిస్తున్నట్లు పసుపులేటి సుధాకర్ తెలిపారు. ఈ ర్యాలీలో పార్టీలకు అతీతంగా యువత, మహిళలు తరలివచ్చి పాల్గొనాలని కోరారు.

## చింతాలను సత్కరించిన మెగా అభిమానులు



**కావలి, సెప్టెంబరు 22 ప్రభాతవార్త** పద్మభూషణ్ మెగాస్టార్ డాక్టర్ చిరంజీవి సినీ ప్రస్థానం 45 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కావలి పట్టణానికి ప్రముఖ న్యాయవా ది, కొణిదెల వంశ హీరోల గౌరవ సలహాదారుడు చింతాల వెంకట్రావును శుక్రవారం ఆయన కార్యాలయంలో కొట్టే వెంకటేశ్వర్లు, పవన్‌కళ్యాణ్ యువత అధ్యక్షులు ఆలా శ్రీ నాధ్, రూరల్ యువత అధ్యక్షులు జి. వెంకయ్య తదితరులు కలిసి పూలమాలలు వేసి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం చింతాల వెంకట్రావు మాట్లాడారు. కృషి, పట్టుదలకు మారుపేరు మెగాస్టార్ చిరంజీవి అని తెలిపారు. ఆయన అభిమానులుగా మేము వుండటం ఎంతో గర్వంగా వుందన్నారు. సినీ ప్రస్థానం 45 సంవత్సరాలు పూర్తి చేసుకున్న చిరంజీవికి శుభాకాంక్షలు తెలిపారు.

## బ్రహ్మదేవంలో గణేష్ విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమం

**ముత్తుకూరు,సెప్టెంబర్22,ప్రభాతవార్త** మండలంలోని బ్రహ్మదేవం పంచాయతీలో గణేష్ యూత్ ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో కృష్ణపట్నం చెందిన వైసీపీ నేత మామిడాల శ్రీనివాసులు సహకారంతో అన్నదానాన్ని నిర్వహించినట్లు గణేష్ యూత్ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమానికి జడ్పిటిసి బందెల వెంకట రమణయ్య,కోఆప్షన్ సభ్యులు జమీలు,బ్రహ్మదేవం శివాలయం టెంపుల్ ఛైర్మన్ కట్ట సుబ్రహ్మణ్యం,మండల మైనార్టీ నాయకులు అగ్ని,హాజరైయ్యారు. గణేష్ యూత్ సభ్యులు మాట్లాడుతూ మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డి సహకారంతో బొమ్మను ఏర్పాటు చేశామని,ఈ గణేష్ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు.